

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావుకు

**- స్వాగతం పలికిన జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు**



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 13, ప్రభాతవార్త :** రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావుకు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు ఘన స్వాగతం పలికారు. జిల్లా పర్యటన నిమిత్తం గురువారం నెల్లూరు ఆర్ అండ్ బి అతిథి గృహానికి చేరుకున్న కమిషన్ సభ్యులు కాంతారావును జాయింట్ కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లాలో పీడీఎస్ షాప్స్, ఐసీడీఎస్, మధ్యాహ్న భోజన పథకం అమలు, అంగన్‌వాడీ కేంద్రాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల పనితీరుపై ఇరువురూ చర్చించారు.

## కోటి సంతకాలను మాజీ ఎమ్మెల్యేకు అందజేసిన ఒకటవ వార్డు వైసిపి నాయకులు



**కావలి, నవంబర్ 13, ప్రభాతవార్త :** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కావలి ఒకటవ వార్డులో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం పూర్తి అయినది.ఈ సందర్భంగా వార్డు నాయకులు కావలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి గురువారం అందజేయడం జరిగింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడారు వైసిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థులకు వైద్యవిద్యను, పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే సంకల్పంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తున్నందున అడ్డుకునేందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనలతో కోటి సంతకాల ఉద్యమ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలియజేశారు. నియోజకవర్గం లో కోటి సంతకాల కార్యక్రమాన్ని పూర్తి చేయుటకు కృషిచేసిన వైసిపి నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఒకటో వార్డ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 21 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**కావలి, నవంబర్ 13, ప్రభాతవార్త :** 21 మంది లబ్ధిదారులకు 13,48,805/- రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి గురువారం కావలి టిడిపి కార్యాలయం నందు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడారు ఇప్పటి వరకు కావలి నియోజకవర్గంలోని 717 మంది రోగులకు రూ. 6,30,97,646/- కోట్ల రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగిందని తెలియజేశారు.ఇంకా మిగిలిన లబ్ధిదారులందరికీ త్వరలోనే చెక్కులు అందజేస్తామని తెలియజేశారు.మొత్తం 1075 అప్లికేషన్లు అందాయని వాటిలో ఇప్పటి వరకు ఎక్కువమంది లబ్ధిదారులకు సహాయం చేరిందని, మిగిలిన వారు కూడా త్వరలో సాయం పొందనున్నారని తెలియజేశారు.కావలి నియోజకవర్గం సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో ప్రథమ స్థానంలో ఉందని ఇది మన ప్రజల అవసరాలను గుర్తించి అధికారులను కదిలించి, సమయానుకూలంగా సహాయం అందించగలగడం వల్ల సాధ్యమైందని తెలియజేశారు.ప్రజల ప్రాణం విలువైందని వైద్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారు.రాష్ట్రం ఆర్థికంగా సవాళ్లు ఎదుర్కొంటున్న సమయంలో కూడా, ప్రజలకు న్యాయం చేయాలనే సంకల్పంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టిడిపి నాయకులు కండ్లగుంట మధుబాబు నాయుడు, గంగినేని వెంకటేశ్వర్లు నాయుడు మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తల రుణం తీర్చుకుంటాం

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేస్తాం - సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



**వెంకటాచలం నవంబర్ 13 ప్రభాతవార్త:** సర్వేపల్లి నియోజకవర్గంలోనే కార్యకర్తల రుణం తీర్చుకుంటామని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేస్తామని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.వెంకటాచలం మండలం చెముడుగుంటలోని శ్రీడ్స్ కళ్యాణ మండపంలో పండగలా సాగిన మండల,క్లస్టర్,యూనిట్ గ్రామ,బూత్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవంలో సోమిరెడ్డి పాల్గొన్నారు.మొదట తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఐదు మండలాల ప్రధాన కమిటీలతో పాటు అనుబంధ సంఘాల కమిటీలు,క్లస్టర్,యూనిట్,గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో మిగిలిన నియోజకవర్గాలతో పోలిస్తే నరకం అనుభవించింది సర్వేపల్లి నాయకులే అని అన్నారు.రీసర్వే పేరుతో టీడీపీ నాయకులు,కార్యకర్తలు,సానుభూతిపరుల భూముల రికార్డులు తారుమారు చేశారన్నారు.వందల ఎకరాల ప్రభుత్వ భూములను ఇన్‌కం ట్యాక్స్ కట్టే వారి పేర్ల మీద రాసుకున్నారన్నారు.ఒకటి కాదు రెండు కాదు లెక్కకు మించిన పాపాలు చేశారన్నారు.సర్వేపల్లి నియోజకవర్గ కేడర్ కు పార్టీతో పాటు నేనూ రుణపడి ఉన్నానన్నారు.చంద్రబాబు నాయుడుని చరిత్రహీనుడుగా కాకాణి విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు.16 నెలలు జైలు జీవితం గడిపివచ్చిన జగన్మోహన్ రెడ్డికి సంబంధించిన సీబీఐ కేసులు విచారణ కాబోతుందన్నారు.204 రోజులు పరారీలో ఉన్న పెద్ద మనిషి మా నాయకుడు చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడటం హాస్య స్పందంగా ఉందన్నారు.అధికారం ఉన్నప్పుడు దోచుకోవడం అధికారం లేనప్పుడు బ్ల్యాక్‌మెయిల్ రాజకీయాలు చేయటం వైసీపీ నాయకులు తగునన్నారు.ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గంలోనే ఐదు మండలా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు,భూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు

## సచివాలయాల ఆకస్మిక తనిఖీ - సిబ్బంది గైరుహాజరు



**వలేటివారిపాలెం నవంబర్ 13, ప్రభాతవార్త** మండలంలోని పలు సచివాలయాల పనితీరును స్థానిక ఎంపీడీవో వై శంకరరావు ఆకస్మిక తనిఖీచేశారు. నూకవరం, అత్తంటివారి పాలెం, పోకూరు,కొండసముద్రం, కూనిపాలెం గ్రామ సచివాలయాల సిబ్బంది పనితీరును పరిశీలించారు. అసహనం వ్యక్తం చేశారు.పలువురు సర్వేయర్లు, వీఆర్వోలు హాజరుపట్టీలో సంతకాలు లేవు.విచారించగా శాఖవరంలో జరుగు రీసర్వేకి వెళ్లినట్లు పలువురు చెప్పారు.విచారించగా రీసర్వేలో పాల్గొనలేదని ఎంపీడీవో పేర్కొన్నారు. నూకవరం సర్వేయర్,ఎనర్జీ అసిస్టెంటు,కూనిపాలెం వీఆర్వో విదులకు గైరు హాజరైనట్లు ఎంపీడీవో తెలిపారు. వీరిపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేసినట్లు వివరించారు.

## మూతబడిన కలెక్టరేట్ తూర్పు వైపు ముఖద్వారం

**- కలెక్టరేట్ ఆచారివీధి వైపు దారి మూసివేత**

**- ఇబ్బంది పడుతున్న సందర్శకులు - పని వేళల్లో అయినా గేటు తెరుచుకోనేనా....?**



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 13, ప్రభాతవార్త** వందేళ్ల చరిత్ర గల ఈ కార్యాలయానికి ఎన్నడూ లేని విధంగా ముఖ ద్వారం నూతన గేటు పెట్టి మరి తాళం వేయడం జరిగింది కలెక్టర్ కార్యాలయానికి రెండు పక్కల దారులు ఉండడంతో ముఖ్యంగా తూర్పు వైపు ఉన్న, గేటు వైపు నుండి ధర్నాలు కానివ్వండి ఉద్యోగస్తులు రాకపోకలు కానివ్వండి ప్రధానంగా ఉనింది ,సందర్శకులు ఎవరైనా రావాలన్నా ఇటువైపు నుండే ఎక్కువగా వస్తూ ఉంటారు గతంలో గేటు ఉన్నప్పటికీ ఒక మనిషి పొయ్యి రావడానికి అనుకూలంగా పెట్టి ఉన్నప్పటికీ, నూతనంగా అదనపు గేటు పెట్టి మరి మూసి వేయడం గమనార్థకం కానీ ఒక వారం నుండి నేడు రేపో తెరస్తారు అని వేచి చూసే వాళ్లకి మాత్రం నిరాసే మిగిలింది. జిల్లా కలెక్టర్ చరవు చూపి జిల్లా కలెక్టర్ చరవుచూపి పని వేళలలో ఆ ముఖద్వారం తెరిచి ఆమెకు రాకపోకలకు ఉండేలా చూడాలని కలెక్టర్ కార్యాలయ మహిళలు కలెక్టర్‌ని కోరుకుంటున్నారు.

## కండలేరులో 58.320 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, నవంబరు 13, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో గురువారం ఉదయం నాటికి 58.280 టీయంసీల నీటి మట్టం నమోదు అయినట్లు కండలేరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జలాశయంలోకి 600 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వుండగా ,జలాశయం హెడ్ రెగ్యులేటర్ ద్వారా 710 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ నుండి 50 క్యూసెక్కులు,లోలేవల్ స్లూయిస్ ద్వారా 40 క్యూసెక్కులు,ల చోప్పున మొత్తం 800 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు

**- విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి..**
**- అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలి..**
**- రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు..**





**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 13, ప్రభాతవార్త** ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల నాణ్యత విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు అధికారులను హెచ్చరించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం నెల్లూరు కు విచ్చేసిన ఆహార కమిషన్ సభ్యులు కాంతారావు నగరంలోని పౌరసరఫరాల శాఖ స్టాక్ పాయింట్, ఇందిరా గాంధీ నగర్‌లోని రేషన్ షాపు, దర్గామిట్టలోని ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాన్ని అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్‌ను తనిఖీ చేసి 1/2 కేజీ చక్కెర ప్యాకెట్లలో గ్రాముల్లో చక్కెర తక్కువగా ఉండడాన్ని గుర్తించారు. హమాలీలతో జీతాల విషయమై మాట్లాడారు. చక్కెర తక్కువగా ఉన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

- ఇందిరా గాంధీ నగర్‌లోని రేషన్ షాప్ ను తనిఖీ చేసి ఈ పోస్ మిషన్‌లో సాంకేతిక లోపాలను గుర్తించారు. కార్డుదారులందరికి ప్రభుత్వ నిబంధనల మేరకు బియ్యం, చక్కెర అందించాలని సూచించారు. దర్గామిట్టలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌ను తనిఖీ చేశారు. గడువు ముగిసిన సాల్ట్ ప్యాకెట్లను గుర్తించి హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. మరుగుదొడ్లకు తలుపులు లేవని, శుభ్రంగా లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఫుడ్ కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. కోడిగుడ్ల బరువు కూడా తక్కువగా ఉందని ఆయన గుర్తించారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన చెప్పారు.

**రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు కాంతారావు మాట్లాడుతూ** ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహార విషయంలో అశ్రద్ధగా ఉన్నా, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోయినా ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. రుచిగా, శుచిగా పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని సూచించారు. హాస్టల్స్‌కు సరఫరా అయ్యే వస్తువులను ముందుగా సరిచూసుకోవాల ని, నిర్దిష్ట ప్రమాణాల మేరకు తూకం, వస్తువు గడువు తేదీ పరిశీలించుకోవాలని సూచించారు. రేషన్ షాపుల్లో గుర్తించిన సాంకేతిక సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పౌర సరఫరాల విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాల ని సూచించారు. తొలుత ఆర్అండ్‌బి అతిథి గృహంలో అధికారులతో ఫుడ్ కమిషన్ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఫుడ్ కమిషన్ సభ్యులు వెంట డీఎస్ఓ లీలారాణి, డిఎం అర్జున్ రావు, లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ ఐజాక్, బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, ఫుడ్ సేఫ్టీ అధికారి నీరజ, ఐ సిడిఎస్ పిడి హేనాసుజన్, సమన్వయ అధికారి సైమన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలో ఉంటే దోపిడి...లేదంటే బ్లాక్‌మెయిలింగ్ రాజకీయం



**వెంకటాచలం నవంబర్ 13 ప్రభాతవార్త:** అధికారం ఉంటే నిత్యం దోపిడి చేయటం అధికారం లేకుంటే బ్ల్యాక్‌మెయిలింగ్ రాజకీయం చేయడం కాకాణి నైజం అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు.వెంకటాచలం మండలంలోనే రామదాసు కండ్రిగలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కు శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక రామదాసు కండ్రిగ 57 ఎకరాల్లో పారిశ్రామిక వాడ నిర్మిస్తున్నామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎస్ఎం ఈ పార్కులకు సీఎం చంద్ర బాబు నాయుడు వర్చువ్‌గా శంకుస్థాపన చేశారన్నారు. మొదట విడతగా 57 ఎకరాల్లో లే ఔట్ నిర్మాణానికి టెండర్ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఈ లేఔట్లో 7 సెంట్లు,14 సెంట్లు,39 సెంట్లుగా స్థలం కేటాయింపులు జరుగుతాయన్నారు. తద్వారా చిన్న మద్య తరగతి పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వెసులుబాటు కలుగుతుందన్నారు.అన్ని విదాల అనుకూలమైన పారిశ్రామిక కేంద్రంగా రామదాసు కండ్రిగ ఎంఎస్ఎం ఈ పార్కు రూపుదిద్దుకుంటుం దన్నారు. గతం లో అధికారం వెలగపెట్టిన మాజి మంత్రి ప్రజా ప్రయోజనాలను పట్టించ్చుకోకుండా 57 ఎకరాలను అల్లుడికి కట్టబెట్టడం జరిగిందన్నారు. 2024 లో రేపు ఎన్నికల షెడ్యూల్ విడుదల అవుతుందనే సమయంలో అర్ధరాత్రి వేళ అల్లుడికి భూములు కేటాయిస్తూ జీఓ విడుదల కావటం ఏమిటి అని ప్రశ్నించారు.అల్లుడు కోసం ఒక కంపెనీ పేరుతో 57 ఎకరాలు కేటాయించారన్నారు.ఇలాంటి దొంగ పనులు చేసి ఇప్పుడు నేను కోట్లు సంపాదిస్తు న్నాని అడ్డగోల రాతలు రాయిస్తున్నార న్నారు. ఎనాడు అయిన సిఎస్సార్ నిధులతో పేదలకు అబి. వృద్ధి చేసిన ధాకలాలు లేవన్నారు.ఏపి ఐఎస్పీ శాఖ అధికారులు, నాయకులు మండల అధ్యక్షులు రాధారెడ్డి, చవటపాలెం పిఎస్సీ ఛైర్మన్ రాధాకృష్ణ నాయుడు, నాగేంద్ర ప్రసాద్,బొమ్మి సురేంద్ర, నాగుర్జన రెడ్డి, నరసయ్య,వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

## అపస్మా ఆద్వర్యంలో క్రీడల పోటీలు



**బుచ్చి నవంబర్ 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ప్రవేటు పాఠశాలల ఆసోసియేషన్ అపస్మా ఆద్వర్యంలో జిల్లా స్దాయిలో మనోహర్‌రెడ్డి ట్రస్టు ఆద్వర్యంలో క్రీడలు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుచ్చి మండల విద్యాశాఖ అధికారులు దిలీప్‌కుమార్, వెంకటరత్నం, అపస్మా జిల్లా అద్యక్షులు నేలనూతల శ్రీదర్, స్పోర్ట్స్ మీట్ బ్రోచర్ని మండల విద్యావనరుల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా దిలీప్‌కుమార్ మాట్లాడుతు విద్యార్దులకు ఆటల పోటీలు తప్పకుండా ఉండాలని అన్నారు. దీని వల్ల పోటీతత్వం పెరిగి శరీదృడత్వంతో పాటు ఆత్మ విశ్వాసం పొందుతారని అన్నారు. చదువు మీద లగ్నం చేయవచ్చునని అన్నారు.అపస్మా ఈకార్యక్రమం చేస్తున్నందుకు వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా అద్యక్షలు నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు జిల్లాలోని అపస్మాగ్రూప్ ఆప్ స్కూల్‌లో మూడు దశల్లో ఈ క్రీడలు ఉంటాయని పాఠశాల స్దాయిలో నియోజకర్గం స్దాయిలో జిల్లా స్దాయిలో ఈ పోటీ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో నియోజకర్గం గౌరవ అద్యక్షులు రామసుబ్బారెడ్డి, కార్యదర్శి మల్లేశ్వర్‌రెడ్డి, బుచ్చి అద్యక్షులు అయుబ్‌ఖాన్, కరస్పాండెంట్స్ పాల్గోన్నారు.

## ఇంటింటి సర్వే చేపట్టి లెప్రసీని నిర్ధారించండి

**- ఎస్‌కె ఖాదర్ వల్లీ**



**నెల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త -వైద్యం** స్పర్శ లేని రాగి వర్ణపు మచ్చలు కలిగిన వారిని లెప్రసీ అనుమానితులుగా గుర్తించి వైద్యాధికారుల వద్దకు తీసుకెళ్లాలని లెప్రసీ ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి ఎస్కే ఖాదర్ వలీ సూచించారు. లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్‌లో భాగంగా ఆయన కపాడిపాలెం, జేఎన్ఆర్ కాలనీ అర్బన్ ఆరోగ్య కేంద్రాలలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ఈనెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ ప్రారంభమవుతుందని, ప్రతి ఒక్క ఆశా కార్యకర్త, ఏఎన్ఎంలు ఇంటింటి సర్వే చేపట్టి లెప్రసీ బాధితులను గుర్తించాలన్నారు. వైద్యులు నిర్ధారించిన ప్రొఫార్మాలో కేసు వివరాలు నింపి లెప్రసిస్ సెల్‌కి రిపోర్టు సకాలంలో అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కపాడిపాలెం వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్, డీపీఎంవో సుబ్బయ్య, అర్బన్ ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహాలక్ష్మమ్మ ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం

**- పాల్గొన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



**తోటపల్లి గూడూరు, నవంబర్ 13 ప్రభాతవార్త:** మండలంలోని వరిగొండ పంచాయతీ రావూరువారి కండ్రిగ ఎస్టీ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ మహాలక్ష్మమ్మ ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్య లు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. అమ్మవారి ఆశీర్వాదాలు ప్రజలందరికీ లభించాలని కోరుకుంటున్నాను. 2019కి ముందు టీడీపీ ప్రభుత్వం హయాంలో శ్రీవాణి ట్రస్టు ద్వారా రూ.10 లక్షలు మంజూరు చేయించాం. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వ కాలంలో పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పెండింగ్ పనులు పూర్తయ్యాయి. ఆలయం అద్భుతంగా నిర్మించబడింది," అన్నారు. అలాగే మా చిన్నాయన సోమిరెడ్డి రాధాకృష్ణారెడ్డి వరిగొండ పంచాయతీకి 25 ఏళ్ల పాటు సర్పంచ్‌గా పనిచేశారని. ఆయన గిరిజన కాలనీ కోసం 5.50 ఎకరాల భూమిని ఉచితంగా ఇచ్చారని అప్పటి విలువ తక్కువైనా, ఇప్పుడు ఆ భూమి ఎకరాకు రూ.5 కోట్లకు పైగా ఉంది. గిరిజనుల కోసం ఇళ్ల మంజూరు చేసి నిర్మించాం. ప్రస్తుతం మరికొన్ని కుటుంబాలకు ఇళ్ల స్థలాలు అవసరమని కోరుతున్నారు. భూముల విలువలు పెరగడం వల్ల భూసేకరణ కష్టమవుతోంది. అయినప్పటికీ గిరిజనులకు ప్రాధాన్యం ఇచ్చి అవసరమైన చర్యలు తీసుకుంటాం," అన్నారు.

**తదుపరి మాట్లాడుతూ** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ కాలంలో కేంద్రం ఇచ్చే రూ.1.80 లక్షలకే ఇళ్ల నిర్మాణాన్ని పరిమితం చేశారు. గతంలో టీడీపీ ప్రభుత్వం రూ.2.30 లక్షలు ఇస్తే దానిని తగ్గించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం గిరిజనులకు రూ.75 వేల పెంపుతో రూ.2.55 లక్షలు, ఎస్సీ బీసీలకు రూ.2.30 లక్షలతో ఇళ్ల నిర్మాణానికి అండగా నిలుస్తోంది. వైసీపీ ప్రభుత్వం కాలంలో కట్టిన ఇళ్లు నాసిరకంగా ఉన్నాయి. వాటిని పునర్నిర్మించేందుకు చర్యలు ప్రారంభించాం," అని ఆయన వివరించారు.ఈ కార్యక్రమం వరిగొండ తెలుగుదేశం నాయకులు చిన్నబాబి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## ప్రజలకు విపిఆర్ నేత్ర అద్వితీయ సేవలు

**ప్రారంభించిన నాటి నుంచి 12వ తేదీ వరకు 1599 మందికి కంటి పరీక్షలు**
**63శాతం మందికి కంటి అద్దాల అందజేత**
**వందలాది మంది ప్రజల కంటిచూపులు మెరుగు పరుస్తున్న విపిఆర్ నేత్ర**
**రోజుకో పంచాయతీ చొప్పున ప్రజలకు సేవలు**



**నెల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త-వైద్యం :** పేద ప్రజల కంటిచూపు మెరుగుపరిచే విధంగా ఉన్నత ఆశయంతో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించిన విపిఆర్ నేత్ర అద్వితీయ సేవలు అందిస్తుంది. ప్రజలకు కంటి పరీక్షలు చేసే విషయంలో అత్యంత కచితత్వంతో పరీక్షలు చేస్తూ ఉచితంగా కంటి అద్దాలు అందిస్తూ వారి చూపును మెరుగుపరుస్తోంది.

- నవంబర్ 3న నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతుల చేతుల మీదుగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి వరికుంటపాడు మండలం రామాపురం లో విపిఆర్ నేత్ర ను అట్టహాసంగా ప్రారంభించారు. ప్రారంభించిన నాటి నుంచి 12వ తేదీ వరకు(ఆదివారం మినహా) ఇప్పటి వరకు వరికుంటపాడు మండలంలోని 8 పంచాయతీల్లో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ పంచాయతీల్లో దాదాపు 1599 మంది తమ చూపును పరీక్షించుకున్నారు. వారిలో 1000 మందికి అనగా 63 శాతం మందికి అద్దాలు అందించారు.

**నిర్విఘ్నంగా సేవలు**

విపిఆర్ నేత్ర సేవలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. ఎక్కడ ఇలాంటి ఆటంకాలు లేకుండా సిబ్బంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు స్థానిక నాయకులు నుంచి అలాగే ప్రజల నుంచి కూడా మద్దతు లభిస్తుందటతో సిబ్బంది అంతే ఉత్సాహంతో పనిచేస్తున్నారు. వరికుంటపాడు మండలంలో మొత్తం 24 పంచాయతీలు ఉండగా ఎనిమిది పంచాయతీల్లో సేవలు అందించింది. మిగతా 16 పంచాయతీల్లో సేవలు అందించేందుకు సిద్ధమవుతోంది. నిర్విఘ్నంగా కొనసాగుతున్న ఈ సేవలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. తమ చూపును మెరుగుపరిచే విపిఆర్ నేత్రను సాదరంగా ఆహ్వానిస్తున్నారు.

## డిగ్రీ విద్యార్థిని అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు

**ఉదయగిరి, నవంబర్ 13, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని వెంకటరావుపల్లికి చెందిన విద్యార్థిని ఉదయగిరిలోని డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని అదృశ్యంపై పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై ఇంద్రసేనారెడ్డి తెలిపారు. మంగళవారం కళాశాలలో పరీక్ష రాసేందుకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆ విద్యార్థికి ఫోన్ చేసిన స్విచ్ ఆఫ్ రావడంతో బంధువులు, స్నేహితులను విచారించారు. ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. న్యాయశాఖ పరిశీలిస్తుంది.

## డిజిటల్ విభాగ ఐటిడిపి మండల అధ్యక్షుడుగా తిరుమలశెట్టి సతీష్ నాయుడు



**ముత్తుకూరు, నవంబర్ 13, ప్రభాతవార్త** ముత్తుకూరు మండలం బ్రహ్మదేవం పంచాయితీకి చెందిన తిరుమలశెట్టి సతీష్ నాయుడుని డిజిటల్ విభాగ ఐటిడిపి మండల అధ్యక్షుడుగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రకటించారు. గురువారం వెంకటాచలం మండలం లోని చెముడుగుంటలోని శ్రీడ్స్ కళ్యాణ మండపంలో సమావేశంలో డిజిటల్ విభాగ ఐటిడిపి మండల అధ్యక్షుడుగా సతీష్ నాయుడును ప్రకటించారు. తిరుమల శెట్టి సతీష్ నాయుడు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో పదవి ఇచ్చినందుకు సర్వేపల్లి ఎమ్మెల్యే చంద్రమోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్‌కు, ఈదూరు రామ్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

### - సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటాం: కాకాణి పూజిత



**ముత్తుకూరు, నవంబర్ 13, ప్రభాతవవార్త** వైఎస్ఆర్ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తూ, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా అండగా ఉంటామని రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత పేర్కొన్నారు. గురువారం మండలంలోని నారికేళ్ళపల్లి పంచాయితీలో వైసిపినాయకులు కటంరెడ్డి వసంత కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా 200 మంది విద్యార్థులకు ఆయన సొంత నిధులతో బ్యాగులు అందజేసారు. ఈ కార్యక్రమానికి కాకాణి పూజిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల ఋణం ఎప్పటికీ తీర్చుకోలేమని, కష్టకాలంలో కూడా నాన్నను ఆదరిస్తూన్న నియోజకవర్గ ప్రజలకు మా కుటుంబ సభ్యులు రుణం తీర్చుకునేందుకు ఆ భగవంతుడు మళ్ళీ అవకాశం కల్పిస్తారని ఆమె అన్నారు. వసంత కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి, పంటపాల్యెం సర్పంచ్ ఆలపాక శీనయ్య, ఈదూరు శ్రీనివాసులు రెడ్డి, కటంరెడ్డి గిస్మితా రెడ్డి, భాస్కర్ రెడ్డి, కటం రెడ్డి హేమంత్ రెడ్డి, పాకపాటి హేమంత్ రెడ్డి, శరత్ రెడ్డి, పోలిశెట్టి శివ, గుమ్మడి ప్రసాద్, తులసి యాదవ్, ఇంద్రసేన గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చి ఆటో నగర్ డ్రైన్‌కి మరమ్మత్తులు

**బుచ్చి నవంబర్ 13ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెంలోని గాంధీబొమ్మ సెంటర్‌లో ఉన్న ఆటో నగర్ డ్రైనేజి మరమ్మత్తులకు శ్రీకారం చుట్టారు. అనేక సంవత్సరాలు ఈడ్రేనేజి పూడిపోయి,దెబ్బతినిపోయి మురుగు నీరు అంతా రోడ్డుపైకి వచ్చేది. ఈవిషయాన్ని వ్యాపారస్తులు వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ దస్తగిరి దృష్టికి తీసుకొని వచ్చారు.వెంటనే స్పందించిన వారు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ ,కమీషనర్ బాలకృష్ణ దృష్టికి తీసుకొని వెళ్లారు. గురువారం నుండి డ్రైనేజి మరమ్మత్తులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతు సమస్యలను వెంటనే పరిష్కరించినందుకు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీకి,వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డికి, కమీషనర్ బాలకృష్ణకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు



**కొడవలూరు, నవంబర్ 13 ప్రభాతవార్త:** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లా గ్రంథాలయ అధికారుల ఆదేశాలతో 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు వివిధ రకాల కార్యక్రమాలు జరుగునున్నట్లు లైబ్రేరియన్ కె. రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లను ఎంపీడీవో వెంకట సుబ్బారావు, ఎంఈఓ వసంతకుమారి, ప్రధానోపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది చేతుల మీదుగా ఆవిష్కరించారు.తేదీ 14 గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం ర్యాలీ, జెండావందనం,జెండా బాలల దినోత్సవం 15 పుస్తక ప్రదర్శన16 గ్రంథాలయ యోద్యం కొరకు ప్రముఖుల గురించి చర్చ 17 క్విజ్, డ్రాయింగ్, వ్యామగామి శుభంశు శుక్ల 18 ఆటల పోటీలు,19 ఇందిరా గాంధీ జయంతి, మహిళా దినోత్సవం, రంగవల్లి పోటీలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ 20 పై కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## సచివాలయం సిబ్బందికి షోకాజ్ నోటీసులు : ఎంపీడీవో



**కొడవలూరు,నవంబర్ 13 ప్రభాతవార్త:** మండలంలోని ఆలూరుపాడు సచివాలయంలో ఆకస్మికంగా తనిఖీ లు స్థానిక ఎంపీడీవో వెంకట సుబ్బారావు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి,అగ్రికల్చర్ అసిస్టెంట్ మినహాయించి మిగిలిన వారు గైరుహాజరుపై పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులును అడిగి తెలుసుకున్నారు.విధులు పట్ల నిర్లక్ష్యం వహించిన సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఎక్కడైనా సచివాలయ సిబ్బంది విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## బిఎల్ఓ,వీఆర్వోలకు విసీ ద్వారా అవగాహన శిక్షణ



కొడవలూరు, నవంబర్ 13 ప్రభాతవార్త: మండల కేంద్రం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బిఎల్ఓ సూపర్వైజర్లు, వీఆర్వోలకు తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ లో శిక్షణ అవగాహన కల్పిస్తూ ఓటర్ పక్రియలో సరి చేయాలి, అలాగే పలు అంశాలపై సూచనలు సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ ఓ గాయత్రి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య



శ్రీనివాసులు (ఫైల్‌ఫోటో)

**కోవూరు, నవంబర్ 13 ప్రభాతవార్త :** కోవూరు పట్టణ పరిధిలోని రైల్వే రోడ్డు ప్రాంతానికి చెందిన పెయ్యల శ్రీనివాసులు(27) గురువారం పడుగుపాడు రైల్వేస్టేషన్‌లో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని కావలి రైల్వే పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కావలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని ఈ సందర్భంగా రైల్వే పోలీసులు తెలిపారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



**కావలి, నవంబర్ 13, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కావలి రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి. రాజేశ్వరరావు తెలియజేశారు. కావలి సమీపంలోని మద్దూరుపాడు క్రాస్ రోడ్డు వద్ద గురువారం హెల్మెట్ల వాడకంపై ద్విచక్ర వాహనదారులకు సీఐ రాజేశ్వరరావు అవగాహన కల్పించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. కావలి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు బాలకృష్ణ,బాజీ బాబు,పోలీస్ సిబ్బంది,ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.

## మండల బాధ్యతలు కొణతంకే ప్రధాన కార్యదర్శిగా మన్నెం జితేంద్ర



**తోటపల్లి గూడూరు, నవంబర్ 13 ప్రభాతవార్త:** మండలంలోని చెముడుగుంటలోని శ్రీడ్స్ కళ్యాణమండపంలో జరిగిన తెలుగుదేశం పార్టీ మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొని కమిటీలతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా తోటపల్లి గూడూరు మండల టిడిపి అధ్యక్షుడిగా కొణతం రఘుబాబును, ప్రధాన కార్యదర్శిగా మన్నెం జితేంద్ర గౌడ్ ను నియమించారు. అనంతరం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వారిని సన్మానించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో టీడీపీ బలంగా నిలిచిందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయం సాధించాలన్నదే తమ లక్ష్యమని సోమిరెడ్డి తెలిపారు. అయితే ఇదివరకే వీరికి బాధ్యతలు ఇచ్చిన సంగతి తెలిసిందే.

## యూరియా రైతులకు అందుబాటులో వ్యవసాయ అధికారి శిరీష రాణి



**తోటపల్లి గూడూరు, నవంబర్ 13 ప్రభాతవార్త:** మండలంలోని రైతులకు యూరియా ఎరువు సమృద్ధిగా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి శిరీష రాణి తెలిపారు. గురువారం తన కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని పేడూరు, తోటపల్లి, గూడూరు, సాలిపేట సొసైటీల ద్వారా రైతులకు అవసరమైన యూరియా పంపిణీ జరుగుతోంది. ఆయా గ్రామాల ఆర్‌బీకేల ద్వారా ఎకరాకు మూడు బస్తాలు చొప్పున అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు మండలానికి మొత్తం 1,100 బస్తాల యూరియా వచ్చినట్లు వెల్లడించారు. రైతులు వ్యవసాయ శాఖ సూచనలు, సలహాల ప్రకారం యూరియాను వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

## పోటాపోటీగా ఆలయ భూముల వేలంపాట-ఈవో



**విడవలూరు, నవంబర్ 13 ప్రభాత వార్త:** మండలంలోని చౌక చర్ల పంచాయితీ తుమ్మగుంట గ్రామంలో వెలసియున్న శ్రీ గురునాథ అయ్యప్ప స్వామి ఆలయ భూములు గురువారం బహిరంగంగా వేలంపాట ఆలయ నిర్వహణ అధికారి మోహన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భూములు పాట పాడేవారు ఆలయానికి చేరుకుని వేలంపాట పోటా పోటీగా కొనసాగించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ అధికారి మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకి ఒకసారి వేలం పాట జరుగుతుంది అయితే గతంలో 1,70,000కు ముగిసింది ఈ ఏడాది మూడు లక్షల 5 వేలకు విడవలూరు గ్రామానికి చెందిన కాళహస్తి మల్లికార్జున్ పాట పాడినట్లు ఆయనకు సర్వే 235 నెంబర్లో 11 ఎకరాల 48 సెంట్లు భూమిని కౌలు కింద ఇవ్వడం జరిగిందన్నారు. కోవూరు దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ నాగమల్లేశ్వరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ పి.అచ్యుత్ రెడ్డి, మాజీ సర్పంచ్ సమాధి శ్రీనివాసులు, విడవలూరు సొసైటీ చైర్మన్ పొన్నలూరు పురంధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమ్మిరెడ్డి మురళి రెడ్డి, బద్దిపూడి సుధీర్, సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేటి నుండి 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు



**మనుబోలు నవంబర్ 13 ప్రభాతవార్త** 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను ఈ నెల 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్నట్లు మనుబోలు శాఖ గ్రంధాలయం అధికారి వాసిలి అరుణ్‌కుమార్ గురువారం తెలిపారు. 14 న బాలల దినోత్సవంతో వారోత్సవాలు ప్రారంభం అవుతాయని తెలిపారు. 15న పుస్తకాల ప్రదర్శన, 16న వివిధ అంశాల గురించి ప్రసంగాలు ఉంటాయని అన్నారు. 17న ప్రముఖ వ్యక్తుల సెమినార్లు,18న పాఠశాల విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహిస్తామని పేర్కున్నారు.19న మహిళా దినోత్సవం ప్రాముఖ్యత మహిళలకు ఆటల పోటీలు ఉంటాయని అలాగే 20న డిజిటల్ గ్రంధాలయాలపై విద్యార్థులకు అవగాహనతోపాటు ముగింపు వేడుకలు ఘనంగా జరుగుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో అందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## కార్యకర్తకు నివాళులర్పించిన సర్వేపల్లి ఎమ్మెల్యే



**మనుబోలు నవంబర్ 13 ప్రభా తవార్త** సర్వేపల్లి నియోజకవర్గం తెలు గుయువత అద్యక్షులు శివుడు రాజాగౌడ్ మామ కోసూరు శ్రీనివాసులు గౌడ్ అంత్య క్రియలలో పాల్గొని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమో హ న్‌రెడ్డి నివాళులర్పించారు. పూలమాల వేసి నివాళులర్పించారు. కల్లుగీత కార్మి కుడు కోసూరు శ్రీనివాసులు గౌడ్ పెద్ద కర్మ కార్యక్రమాన్ని గురువారం నాడు కుటుంబసభ్యులు నిర్వహించారు.ఈ సందర్భంగా సోమిరెడ్డి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, మండలాధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, సాని వెంకటరమణయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మైనార్టీ సోదరులు కృతజ్ఞతలు



**నెల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్లమెం ట్ టీడీపీ మైనార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మొయినుద్దిన్ మాట్లాడుతూ సమాజానికి ఆధ్యాత్మికత విలువలు నేర్పిస్తున్న ఇమామ్ మౌజన్‌లకు రావాల్సినగౌరవ వేతనాలను విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మైనార్టీ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్, ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబాబు గొప్ప నాయకుడని పేర్కొన్నారు. గత 40 సంవత్సరాలుగా ముస్లిం సమాజానికి చంద్రబాబు చేసిన మేలుకు మరెవ్వరూ సాటి కాదన్నారు. ఇమామ్ మౌజన్‌లకు గౌరవ వేతనాలు ప్రవేశపెట్టిన ఘన చరిత్ర చంద్రబాబుది అని అన్నారు. ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ సారధ్యంలో తాలిం ఏ హునర్ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా 28 స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. అందులో భాగంగా నెల్లూరు సిటీ నెల్లూరు రూరల్, ఆత్మకూరు సర్వేపల్లి నియోజకవర్గాలలో నాలుగు కేంద్రాలు నెలకొల్పుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి సబీర్ ఖాన్ మాట్లాడుతూ హామీ ఇచ్చిన 24 గంటల్లోపు గౌరవ వేతనాలు విడుదల చేసినందుకు ముస్లిం సమాజం తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి ఫరూక్, చైర్మన్ అబ్దుల్ అజీజ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేవలం గౌరవ వేతనాలే కాకుండా మసీదు మరమ్మత్తులకు కూడా నిధులు కేటాయించిన ఘనత చంద్రబాబునాయుడిదే అన్నారు. ముస్లిం వర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తూ వస్తున్న చంద్రబాబు ప్రభుత్వం గత వైసీపీ పాలనలో నిర్వీర్యమైన మైనార్టీ సంక్షేమాన్ని పునరుద్దరించిందని తెలిపారు. వక్ఫ్ ఆస్తులను కాపాడగల ఏకైక వ్యక్తి అబ్దుల్ అజీజ్ అని విశ్వసించి చంద్రబాబు ఆయనకు వక్ఫ్‌బోర్డు చైర్మన్ పదవి అప్పగించారని అన్నారు. అబ్దుల్ అజీజ్ చైర్మన్‌గా వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు కృషి చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ముస్లింల అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.

## ఉదయగిరి రెవెన్యూ డివిజన్ కోసం సభ ర్యాలీ



**ఉదయగిరి, నవంబర్ 13, ప్రభాతవార్త** వంద కి.మీ విస్తీర్ణం గల ఉదయగిరి నియోజకవర్గంలోని 8 మండలాలను కలిపి ఉదయగిరి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని జిల్లా సాధన కమిటీ అధ్యక్షుడు కే. వేణుగోపాల్ కోరారు. ఉదయగిరి రెవెన్యూ డివిజన్ ఏర్పడే వరకు ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు. గురువారం ఉదయగిరిలో రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ బస్టాండ్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని అతి పెద్ద నియోజకవర్గమైన ఉదయగిరిని ఎందుకు రెవెన్యూ డివిజన్ చేయరని ప్రశ్నించారు. అనాదిగా ఉదయగిరి ప్రాంతం ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 110 కి.మీ పరిధిలో ఉన్న ఉదయగిరి నియోజకవర్గంలోని 8 మండలాలను కావలి రెవెన్యూ డివిజన్‌లో కలపడం ప్రభుత్వానికి సమంజసం కాదని ఆరోపించారు. ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేషన ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామని ఉదయగిరి రెవెన్యూ డివిజన్ సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. అంతకు ముందు రంగనాయకుల స్వామి దేవాలయం నుంచి పంచాయతీ బస్టాండ్ వరకు గొప్ప ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ప్రముఖ చిన్న పిల్లల వైద్యుడు మాసిలామణి, ఉదయగిరి డెవలప్‌మెంట్‌ఫోరం అధ్యక్షుడు శ్రీరామ చంద్రమూర్తి, జిల్లా సాధన కమిటీ నాయకులు దస్తగిరి అహ్మద్, రామిరెడ్డి, ఖాదర్ భాషా, జి.శ్రీనివాసులురెడ్డి, గాజుల తాజుద్దీన్, భాస్కర్‌రెడ్డి, జాఫర్ మొహిద్దిన్, ఎస్దాని ముర్తుజా పాల్గొన్నారు.

## సచివాలయాల ఉద్యోగుల పని వేళలు పాటించాలి



**చేజర్ల నవంబర్ 13 ప్రభాతవార్త** గ్రామ సచివాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులు పని వేళలు తప్పకుండా పాటించాలని ఎంపిడిఓ అమర్ సూచించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన చేజర్ల మండలంలోని యనమదల ,ఆదూరుపల్లి, నెర్నూరు, చిత్తలూరు గ్రామ సచివాలయాలను ఆకస్మిక తనీఖీ నిర్వహించారు. అనంతరం ఉద్యోగస్తులతో మాట్లాడుతు సచివాలయాలకు వచ్చే గ్రామీణ ప్రజల సమస్యలు తక్షణం పరిష్కరించే విధంగా ఉండాలన్నారు. పని వేళలు తప్పకుండా పాటించాలని తెలియజేశారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించి సహకరించాలని సూచించారు. బిలుపాడు గ్రామ సభలో పాల్గొన్నారు.

## నేషనల్ హైవే విస్తరణ కొరకు భూసేకరణపై ఆర్‌డీఓ పరిశీలన



**నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 13, ప్రభాతవార్త** ట్రాఫిక్ రద్దీతో చింతారెడ్డి పాలెం జంక్షన్‌లో నేషనల్ హైవేపై వెహికల్ అండర్ పాస్ నిర్మాణానికి చేపట్టే భూసేకరణ నిమిత్తం నెల్లూరు ఆర్డీవో ఎన్ఎస్ అనూష గురువారం చింతారెడ్డిపాలెం జంక్షన్ వద్ద ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. దానితో పాటు తడ నుంచి నెల్లూరు వరకు చేపట్టనున్న అర్వలైన జాతీయ రహదారి విస్తరణ పనుల ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పై కూడా ఆ ప్రాంతంలో భూములను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా టీం రెవెన్యూ, సర్వే టీం అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం





**నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 13, ప్రభాతవార్త** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నెల్లూరులోని కస్తూర్బా కళాక్షేత్రంలో అధికారులకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల అధికారి సారథ్యంలో నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో నెల్లూరు రూరల్, నెల్లూరు సిటీ నియోజకవర్గాల్లో గల ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లకు వీడియో కాన్ఫరెన్స్‌తో పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు ఆర్డీవో ఎంఎస్ అనూష, ఏవో నిర్మలానందబాబా, నెల్లూరు రూరల్ తహసీల్దార్ టీవీఎం కృష్ణ ప్రసాద్, ఈడీటీఎస్‌కే జమీర్ భాష, ఎలక్షన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారులతో సమీక్ష



**నెల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త –వైద్యం** దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ లోతేటి శివశంకర్ ఎస్పీడీసీఎల్ అధికారులు, అన్ని జిల్లాల సూపరింటెండింగ్ ఇంజనీర్స్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్‌తో డిస్కామ్ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.

**ఈ సమీక్షా సమావేశం ఉద్దేశించి సీఎండీ మాట్లాడుతూ సీఎండీ సమావేశం ముఖ్యాంశాలు:** సీఎండీ డిస్కామ్ అధికారులతో సమావేశమై విభాగం, పనితీరు, క్రమశిక్షణ, బాధ్యత, వినియోగదారుల సేవలపై పలు ముఖ్యమైన అంశాలను ప్రస్తావించారు.

**అప్రమత్తత, క్రమశిక్షణ:** మన డిస్కామ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతి పెద్దది. ఈ నేపథ్యంలో ప్రతి అధికారి అప్రమత్తంగా , క్రమశిక్షణతో, బాధ్యతతో వ్యవహరించాలి, అధికారులు క్రమశిక్షణతో ఉంటే, అదే ప్రవర్తన క్రింది స్థాయి సిబ్బందిలో కూడా ఉంటుంది. సీనియర్ అధికారులు ఆదర్శంగా నిలబడడం ద్వారానే సంస్థలో సమర్థత, బాధ్యత పెరుగుతుంది.

**ప్రభుత్వ లక్ష్యాల సాధన:** ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలంటే సిబ్బంది అందుబాటులో ఉండడం, సమయపాలన పాటించడం, పనిలో నిబద్ధత చూపడం అత్యవసరం. కొన్ని ప్రాంతాలలో సిబ్బంది అందుబాటులో లోపం వల్ల పనులు ఆలస్యం అవుతున్నాయని సీఎండీ వ్యక్తం చేశారు. ప్రతి అధికారి తన పరిధిలో సిబ్బంది పనితీరును పర్యవేక్షించి ప్రభుత్వ లక్ష్యాలను సమయానికి చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలి.

**విద్యుత్ అంతరాయాల తగ్గింపు:** సీఎండీ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించడం అత్యంత ప్రాధాన్యమైన అంశమని తెలిపారు. అంతరాయం వచ్చిన తర్వాత చర్యలు తీసుకోవడం కాకుండా ముందస్తుగా ప్రివెంటివ్ మెయింటెనెన్స్ చర్యలు చేపట్టాలి. లైన్ల ఇనెస్పెక్షన్, లూజ్ లైన్స్ సరిచేయడం, చెట్ల కొమ్మలు తొలగించడం వంటి చర్యలు క్రమం తప్పకుండా చేయాలి. ముందస్తు జాగ్రత్త చర్యల ద్వారా మాత్రమే సేవల నాణ్యత పెరుగుతుంది.

**డయల్ యువర్ సీఎండీ ఫిర్యాదులు:** డయల్ యువర్ సీఎండీ కార్యక్రమంలో సిబ్బంది అందుబాటులో లేరని పలు ఫిర్యాదులు రావడం చాలా ఆందోళనకరం అని సీఎండీ పేర్కొన్నారు. చిన్న చిన్న సమస్యలకే నేరుగా సీఎండీ స్థాయికి ఫోన్లు రావడం ఫీల్డ్ స్థాయిలో స్పందన లోపాన్ని సూచిస్తుంది. అధికారులు వినియోగదారుల ఫోన్లకు వెంటనే స్పందించి, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి.

**వ్యవసాయ సేవలు, రైతుల పట్ల బాధ్యత:** రైతులకు సేవ చేయడం మన ప్రధాన కర్తవ్యం అని సీఎండీ స్పష్టం చేశారు. ప్రకృతి వైపరీత్యాల వలన రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారు. కాబట్టి, వ్యవసాయ విద్యుత్ సేవల పునరుద్ధరణలో ఆలస్యం లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలి. ఈ అంశంలో నిర్లక్ష్యం సహించబడదని ఆయన కఠినంగా హెచ్చరించారు.

**నాయకత్వం, బాధ్యత:** సూపరింటెండింగ్ ఇంజనీర్లు తమ పరిధిలో దృఢమైన నాయకత్వం చూపాలి. తమ పరిధిలోని పనితీరుపై పూర్తి బాధ్యత వహించాలి. ఉన్నత స్థాయి నాయకత్వం సంస్థకు బలం కలిగిస్తుంది.

**డిపార్టుమెంటల్ సిమ్ వినియోగం:** అధికారులు డ్యూయల్ సిమ్ ఫోన్లు వాడుతున్న కారణంగా వినియోగదారులు సంప్రదించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఎండీ తెలిపారు. డిపార్టుమెంట్ సిమ్ యాక్టివ్‌గా లేకపోవడం వల్ల వినియోగదారులు అసంతృప్తికి గురవుతున్నారు. అందువల్లప్రతి అధికారి డిపార్టుమెంట్ సిమ్ కోసం ప్రత్యేకంగా ఒక ఫోన్ ఉపయోగించాలి. ఈ నిర్ణయాన్ని సానుకూలంగా స్వీకరించి వెంటనే అమలు చేయాలని సూచించారు.

**ఫీల్డ్ ఇన్స్పెక్షన్లు, రివ్యూ మీటింగ్‌లు:** సీఎండీ త్వరలో సర్కిల్ రివ్యూ మీటింగ్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సీఎండీ స్వయంగా సబ్ స్టేషన్ల స్పెక్షన్లు. రికార్డుల నిర్వహణ చేస్తారని అన్నారు. కొత్త టెక్నాలజీ వచ్చేది కొద్ది, మనం కూడా మన వర్కింగ్ స్టైల్‌ను దానికి అనుగుణంగా మార్చుకోవాలన్నారు. ఒక పని చేపట్టినప్పుడు పూర్తి స్థాయిలో మెటీరియల్, టూల్స్, అవసరమైన సదుపాయాలతో వెళ్లి పని పూర్తి ముగించాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం అత్యంత అవసరం అని అన్నారు. ఫీల్డ్‌లో పని చేసే సిబ్బంది భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రెవెన్యూ కలెక్షన్‌లను వేగవంతం చేయాలన్నారు. కంపెనీ ఆర్థిక పురోగతి ఉంటేనే మనం అభివృద్ధి కార్యక్రమాలు సమర్థంగా నిర్వహించగలం అన్నారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ టెక్నికల్ కే.గురవయ్య, డైరక్టర్ ప్రాజెక్ట్స్ పి.ఆయూబ్ ఖాన్, డైరక్టర్ ఫైనాన్స్ కే.రామ్మోహన్‌రావు, చీఫ్ జనరల్ మేనేజర్స్, జనరల్ మేనేజర్స్, జిల్లాల సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం, నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాల చంద్ర, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్ పరందామయ్య, సోమశేఖర్‌రెడ్డి, శ్రీధర్, రమేష్ చౌదరి, భాను నాయక్, బెనర్జీ, సుధాకర్ , లక్ష్మీ నారాయణ, ఎస్ఏఓ మురళీ, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్, అకౌంట్స్ ఆఫీసర్ విజిత పాల్గొన్నారు.

## వైసిపి నేత వినోద్‌ను పరామర్శించిన కలివేటి



**బుచ్చి నవంబర్ 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలం వైసిపి ఉపాధ్యాక్షులు బిళ్ళ వినోద్ మాతృమూర్తి బిళ్ళ బుజ్జమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకొని సూళ్లూరుపేట నియోజకర్గం వైసిపి ఇంచార్జి మాజీ శాసనసభ్యులు కలివేటి సంజీవయ్య కాగులపాడులోని వినోద్ స్వగృహానికి వచ్చి ఆయనను వారి కుటుంబస భ్యులను పరామర్శించారు.

## 17న డిల్లీలో జరుగు దళితుల ఆత్మగౌరవ ప్రదర్శను జయప్రదం చేయండి : ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నేతలు



**నెల్లూరు సిటీ, నవంబర్ 13, ప్రభాతవార్త** మం దకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నేడు డా. బీఆర్ అంబేద్కర్ భవనం నందు విలేకరు లు సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. నవంబర్ 17 న ఛలో డిల్లీ కార్యక్రమ కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమం జరగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబే ద్కర్ మాదిగ ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు గోచి పా తల వెంకటేశ్వర్లు మాదిగలు పోల్గొని వారు మా ట్లాడుతూ సీజెఐ గవాయ్ పై అక్టోబర్ 6న బూటుతో దాడి చేయడం హేయమైన చర్య అని ఈ దాడిని దేశంలో ఉన్న దళిత నేతలందరు ముక్త కంఠంతో ఖండించారని, అయినా ఇప్పుడు వరకు దాడి చేసిన రాకేష్ కిశోర్‌ను ఎందుకు అరెస్ట్ చేయలేదని వారు మండిపడ్డారు. ఈ దేశంలో దళితుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం అవుతుందన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో డిల్లీలో జరిగే కార్యక్రమానికి హాజరు కావాల న్నారు. అనంతరం ఎంఈఎఫ్ నాయకులు బెజవాడ పాపయ్య మాదిగ, వేగూరు వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎ స్పీ మహిళా ఇన్చార్జీ జానకి మాల మాట్లాడుతూ ఈ దాడి జరిగి నెల రోజులు అవుతున్న నిందితుడి పై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యారని కేవలం దళితుల కాబట్టే దాడి చేశారని ఇలాంటి ఘట నలు పునరావృతం కాకుండా చేయాలంటే జిల్లాలో ఉన్న ప్రతీ దళితుడు నవంబర్ 17 డిల్లీకి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ సీనియర్ నాయకులు తాళ్లూరి శేషయ్య మాదిగ, దర్శిగుంట శ్రీనివాస్ మాదిగ, వన్నం క్రిష్ణయ్య మాదిగ, సిద్దరపు పెంచలయ్య మాదిగ, ఏసుపోగు జయరాజు మాదిగ, కలివేటి మునియ్య మాదిగ తదితరులు పోల్గొన్నారు.

## నేడు ఎస్సీ జాయింట్ యాక్షన్ కమిటీచే రౌండ్ టేబుల్ సమావేశం



**నెల్లూరు సిటీ, నవంబర్ 13, ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్సీ, ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో అన్ని ప్రజా సంఘాలు కూటమితో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూ ల్డ్ తెగల జాతుల అత్యాచార నిరోధక చట్టం 1989 కింద వచ్చు హక్కుల పరిరక్షణ, దళిత ప్రజలు యొ క్క ఆత్మగౌరవం దృష్ట్యా ఈ నెల 14వ తేది శుక్ర వారం ఉదయం 10:00 గంటలకు నెల్లూరు నగరంలోని డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ భవనం నందు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. జిల్లాస్థాయి నోడల్ ఆఫీసర్ నియామకం, జిల్లా ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకం, సెల్ 1, సెల్2 డిఎస్పిలు నియామకం, జిల్లా యస్.పి. కార్యాలయాలలో డిఎస్పిలు ఆఫీసులు తొలిగించి యదవిధిగా ఎస్సీ, ఎస్టీ ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేయాలన్నారు. డాక్టర్ జస్టిస్ కె. పున్నయ్య కమిషన్ నివేదికను పూర్తి స్థాయిలో అమలు చెప్పటాలని జిల్లా కలెక్టర్, రెవిన్యూ డివిజనల్ కార్యాలయాల్లో ఎస్సీ, ఎస్టీ ప్రజలు ఫిర్యాదుల పరిష్కారం సెల్లు ఏర్పాటు చెప్ప టాలన్నారు. అందువల్ల ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం అనేది దళిత ప్రజల ఆత్మగౌరవానికి సంబందించిన చట్టా లు, ఈ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల జాతుల అత్యాచార నిరోధక చట్టం 1989ను అధికారులు అమ లు చేయడంలో పూర్తిగా విఫలం కావడం జరుగుతుందన్నారు. ఈ విషయమై జిల్లలోని మేధావులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు, యానాది రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కెసి. పంచలయ్య, అల్ ఇండియా ఎస్సి, ఎస్టి, బిసి, ముస్లిం మైనారిటీ యునైటెడ్ ఫ్రంట్ స్టేట్ ప్రెసిడెంట్ కుడుముల సుబ్బారావు, జిల్లా విజి లెన్సు, మానిటరింగ్ కమిటీ సభ్యులు శేషం సుదర్శన్, ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాలకీర్తి శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

## సఖి వన్ స్టాప్ సెంటర్‌ను తనిఖీ చేసిన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సాధికారత అధికారిణి హేనసుజాన్



**నెల్లూరు సిటీ, నవంబర్ 13, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సాధికారత అధికారిణి ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. హేనసుజాన్ సఖి వన్ స్టాప్ సెంటర్‌ను గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహిం చా రు. ఈ సందర్భంగా సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ వారితో మాట్లాడుతూ కలెక్టర్ రివ్యూ మీటింగ్‌లో చర్చించిన అంశాలు, ఆ కేసుకు సంబం ధించిన వివరాలు తెలుసుకున్నారు. సంబంధిత కేసులను సఖికేసు వర్కులను ఫాలోఅప్ చేయా లని, అవసరమైతే బాధితుల ఇళ్లకు వెళ్లి డాక్యుమెంట్లు సేకరించాలని ఆమె ఆదేశించారు. పెండింగ్ వెంటనే క్లియర్ చేయాలనీ సూచించారు. తరువాత సఖీ కేంద్రంలో రిజిస్టర్ చేసిన కేసుల రికార్డులను పరిశీలించారు. అనంతరం డివిసి కార్యాలయ సిబ్బందితో సమావేశమై, వారు సమయానికి కార్యాలయానికి హాజరుకా వాల ని, వచ్చిన కేసులను తగిన సమయానికి పరిష్కరించాలని, అలాగే కార్యాలయంలో అందుబాటులో ఉం డాలని సూచించారు. అదనంగా, డివిసి కార్యాలయ సిబ్బంది అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆమె ఆదేశించారు.నోడల్ ఆఫీసర్ వివి. అనురాధ, సఖి అడ్మిన్ ఎస్‌కె.షహనాజ్,వారి సిబ్బంది పాల్గొన్నారు.

## పొదలకూరులో చేనేతలకు పరిహారం ఎందుకు ఇవ్వరు



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 13, ప్రభాతవార్త** పొదలకూరులో 27 సంవత్సరాల క్రితం బిజెపి ఆ మరణ దీక్షతో చేనేత కాలనీ ఏర్పడిందని, 110 కు టుంబాలు ఉండగా 40 కుటుంబాలు మగ్గం మీద ఆధారపడి జీవిస్తున్నాయని, ఆ రోజుల్లో అంబేద్కర్ కాలనీగా మేము నామకరణం చేస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాకాని రమణారెడ్డి కాలనీగా మార్చారు. ఆ పేరు చూసి అర్హులైన చేనే తలకు పరిహారం అందడం లేదో నని రమేష్ ఆం దోళన వ్యక్తం చేశారు. జిల్లాలో 3800 కుటుంబాలు ఉండగా 800 కుటుంబాలకు మాత్రమే తుఫాన్ సహా యం అందించారని, జిల్లాలో అన్ని మండలాలలో చేనేతలు తమ గొంతుకను వినిపిస్తుండడంతో రెండవ జా బితా తయారు చేస్తున్నారని, ఈ జాబితాలో కూడా పొదలకూరు చేనేత కాలనీని చేనేత జ్యువలరీ శాఖ అధి కారులు నిర్లక్ష్యం చేయడం తగదని రమేష్ డిఆర్‌ఓకు వివరించారు. కలెక్టర్ కార్యాలయంలో డిఆర్‌ఓకు వినతి పత్రం అందించారు. బుధవరపు బాలాజీ, చింత గింజల సుబ్రహ్మణ్యం, నరాల సుబ్బారెడ్డి, సోమ గోపాల్ నారాయణ యాదవ్, నాగేంద్ర సింగ్, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## 17వ తేదీ నుంచి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తింపు




**దగదర్తి, నవంబర్ 13, ప్రభాతవార్త** మండలంలో 17వ తేదీ నుంచి 30వ తే దీ వరకు కుష్టు వ్యాధి గ్ర స్తులను గుర్తిం చాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ.అ ఖిల సూచించారు.గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగదర్తిలోఏఎన్ఎంలు, ఆ శా కార్యకర్తలతో సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లెప్రసీ కేస్ డిడక్షన్ క్యాంపెయిన్(ఎల్‌సీడీసీ) ఈనెల 17వ తేదీ నుండి జరగబోతున్న దృష్ట్యా ఆశా కార్య కర్తలు, ఏఎన్ఎంలు, ఇతర ఆరోగ్య సిబ్బంది ఇంటిం టికి తిరిగి అనుమానితులను గుర్తించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్.కొండారెడ్డి, కమ్యూ నిటీ హెల్త్ ఆఫీసర్ ఎన్.చంద్రశేఖర్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, హెల్త్ సూపర్‌వైజర్ ఆర్.విజ యమ్మ,ఏఎన్ఎం,ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలు రవీంద్ర, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వెల్లంటి గ్రామంలో టీడీపీకి బలమైన బాసట

### - రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి సమక్షంలో పలువురు టీడీపీలో చేరికలు



**నెల్లూరు రూరల్, నవంబర్ 13, ప్రభా తవార్త** నెల్లూ రు రూరల్ నియో జకవర్గంలోని కొత్త వెల్లంటి గ్రా మంలో తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూ రిందని రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన పలగాని శివకుమార్‌రెడ్డి, ము ప్పాల శ్రీహరి, మారం రమేష్ రెడ్డి తదితరులు తమ మిత్రబందంతో కలిసి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో గురువారం టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ తనను నమ్మి పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికి పూర్తి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అందరూ ఏకతాటిపై కలిసి పని చేస్తూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి విజయాన్ని నూటికి నూరుశాతం సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్త వెల్లంటి, పాత వెల్లంటి గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



**వింజమూరు, నవంబర్ 13, ప్రభాతవార్త** వింజమూ రులో గురువారం ఎస్సై వీర ప్రతాప్ ఆధ్వర్యంలో రోడ్డుప్రమాదాలపై యువతకు అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఎ స్పీ అజిత వేజెండ్ల డీఎ స్పీ శ్రీధర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్ర మాన్ని నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వాహనదారులు అతివేగం మద్యం సేవించడం సెల్‌ఫోన్లు మాట్లా డుతూ ప్రయాణించడం ప్రమాదాలకు కారణమవు తున్నాయని ఆయన తెలిపారు. అదే విధంగా హెల్మెట్లు లేకుండా ప్రయాణించడం కూ డా ప్రమాదాన్ని కారణమవుతుందని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ పొంది ప్రయాణించాలని తెలిపారు. అదే విధంగా తల్లి దండ్రులు కూడా బాధ్యత వహిస్తూ పిల్లలకు బైకులు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని ఒకరిద్దరి కంటే ఎక్కువగా ప్రయాణించడం ప్రమాదకరమన్నారు. అదే విధంగా ఆటోవాలాలు కూడా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం చాలా ఇబ్బందికరమని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. కావున తగిన జాగ్రత్తలు వహించి ప్రయాణించాలని తద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆటోవాలాలు, బైకు చోదకులు తదితరులు ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కో కన్వీనర్‌గా పాములపాటి



**వింజమూరు, నవంబర్ 13, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీవింజమూరు మండల క్లస్టర్ కో కన్వీనర్‌గా మం డంలోని చంద్రపడియ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, పాములపాటి మాల్యాద్రిని పార్టీ ప్రక టించింది. వింజమూరు మండలం తెలుగుదేశం పార్టీ ప్ర ధాన కార్యాలయంలో గడిచిన రెండు రోజులుగా జరు గుతున్న పార్టీ పదవుల ప్రమాణ స్వీకారం మహోత్స వం లో పార్టీ అధిష్ఠానం సూచించిన మేరకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నియామకం అయిన నేతలుచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పాములపాటి మా ల్యాద్రి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఒక కార్యకర్తగా పనిచేస్తున్న నాకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రో త్సాహంతో మండల క్లస్టర్ కో కన్వీనర్‌గా బాధ్యతలను అప్పగించడం పట్ల తాను ఎమ్మెల్యేకి పార్టీకి రుణపడి ఉంటానని పార్టీ అభివృద్ధికి తనవంతు సహకారాలు అందిస్తూపార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తానని పార్టీ లోని సీనియర్ల సలహాలు సూచనలు పాటిస్తూ కార్యకర్లకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.

## చెన్ను అశోక్ రెడ్డిని ఘనంగా సత్కరించిన టిడిపి నేతలు



**రాపూరు,నవంబరు13ప్రభాతవార్త** రాపూరు మం డల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షునిగా నియ మితులైన చెన్ను అశోక్ రెడ్డిని గురువారం రాపూరు మండల తెలుగుదేశం పార్టీ నేతలు ఘనంగా సత్క రించారు. తానంచర్ల గ్రామంలోని చెన్ను అశోక్ రెడ్డిని కలిసిన పలు గ్రామాలకు చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు ఆయనకు గజ మాల వేసి ,శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా చెన్ను అశోక్ రెడ్డి మాట్లాడుతూ నాయకులు అన్ని గ్రామాలలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ 3 ఇన్‌చార్జ్ నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు,కార్యకర్తలు వున్నారు.

**యంఆర్‌పిఎస్ అధికార ప్రతినిధి అభినందనలు** రాపూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా నియమితులైన చెన్ను అశోక్ రెడ్డిని యంఆర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రంగయ్య కలుసుకోని శాలువా కప్పి ఆయనను అభినందించారు. రాపూరు మండల ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిన స్వర్గి య చెన్ను బాలకృష్ణా రెడ్డి వారసునిగా ఆయన లాగే ప్రజలకు మంచి పనులు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## అపస్మా స్పోర్ట్స్ మీట్ బ్రోచర్ ఆవిష్కరణ



**వింజమూరు, నవంబర్ 13, ప్రభాతవార్త** వింజ మూరు మండల కేంద్రంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళా శాల క్రీడా మైదానంలో మనోహర్‌రెడ్డి మెమో రియ ల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న నియో జకవర్గ స్థాయి ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు నిర్వహించే అపస్మా స్పోర్ట్స్ మీట్ బ్రోచర్‌ను ఉద యగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆవిష్కరిం చారు. గురువారం అపస్మా నియోజకవర్గ అధ్య క్షులు కేవీ రత్నం, వివిధ ప్రైవేటు పాఠశాల కర స్పాండెంట్లు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను మర్యాదపూ ర్వకంగా కలిసి ఆటల పోటీలకు ఆహ్వానించారు. ఈ సం దర్భంగా స్పోర్ట్స్ దా మీట్ పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మా ట్లాడుతూ విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్య బోధన అందించాలన్నారు. అనేక ప్రాంతాలలో ప్రైవేటు పాఠశాలలో కేవలం విద్యకి ప్రాధాన్యత కల్పి స్తారన్నారు. అలాంటివి అపస్మా ప్రైవేటు పాఠశాల విద్యా ర్థులకు కూడా ఆట పాటలు నిర్వహించి, వారిని అన్ని రంగాలలో తీర్చిదిద్దాలని సంకల్పించడం శుభప రిణామం అన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా అపస్మా నియోజకవర్గ అధ్యక్షులు కేవీ రత్నం మాట్లా డుతూ 29వ తేదీ నుండి నియోజకవర్గ స్థాయిలో డిసెంబర్ 12 నుండి జిల్లా స్థాయిలో ఈ పోటీలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జాక్ అంకిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రికి మంజూరు చేయాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## 58 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



**కలువాయి నవంబర్ 13 ప్రభా తవార్త** 58 వజాతీయ గ్రంధాలయ వారోత్సవాలకు సం బందించిన పోస్ట ర్లను ఇంచార్చి లైబ్రరియన్ పి.సు ధాకర్ ఆధ్వర్యంలో గురువారం సం బందిత అధికారుల చేతులు మీదుగా ఆవిష్క రించారు. పౌర గ్రందాలయ శాఖ మం గళగిరి డైరక్టర్ ఉత్తర్వుల మేరకు ఈ కార్యక్రమాన్ని కలువాయి ,కుల్లూ రు,గ్రంధాలయాల పరిధిలో నిర్వహిం చడం జరిగిందని సుధాకర్ తెలిపారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపిడిఓ శైలజా, డిప్యూటి ఎంపిడిఓ వరప్రసాద్‌రెడ్డి,కుల్లూరు,కలువాయి జడ్‌ఎ హైస్కూళ్ళ ప్రధానోపాధ్యాయులు బి .పెంచల నరససింహులు,ఎస్‌డి అబ్బాస్ అలీ పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడులు



**ఉదయగిరి, నవంబర్ 13, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయ గిరిలోని ఆనకట్ట సమీ పంలోని పాత టపాసుల గోదాం వద్ద పేకాట నిర్వ హిస్తున్నారన్న సమాచారంతో ఎస్సై ఇంద్రసేనా రెడ్డి తన సిబ్బంది కలిసి దాడులు నిర్వహించారు. ఈదాడులలో ఐదు గురు జూదులను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.5000 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆయ న ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలోని ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే శాఖా పరమైన చర్యలు తప్పవన్నారు. ఎల్లవేళలా ఆకతాయిలపై నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్






**బిట్రగుంట నవంబర్ 13 ప్రభాతవార్త:** రాష్ట్ర ఎలక్షన్ కమీషనర్ గురువారం స్థానిక సంస్థల ఎన్నికల సన్న ద్ధం పైన స్పెషల్ ఇంటెన్సివ్ రివిసేన్ మీద అందరూ ఈ ఆర్‌ఓ, ఏ ఈఆర్‌ఓ బూత్ లెవల్ అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలుఇచ్చారు.రాష్ట్రము లో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా అధికార యంత్రాంగం సన్నద్ధం గా ఉండాలని ముందస్తు గా ఈ సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ కాన్ఫరెన్స్ లో మండలం డిప్యూటీ తహసీల్దార్ భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధ్యక్షుడు చింతల శ్రీనివాసులకు సన్మానం



**సీతారామపురం నవంబర్ 13 ప్రభాతవార్త** సీతారామపురం మండలం టిడిపి అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన చింతల శ్రీనివాసులు ,జనసేన నాసేవ ,నావంతు రాష్ట్ర కమిటి సభ్యులు బోగినేని కాశీరావు శాలువాతో సన్మానిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లా డు తు చింతల శ్రీనే నాయకత్వంలో కూట మి నాయకులందర్ని కలుపుకుంటు ముందుకు వెళుతు ప్రజల సంక్షేమం ,శ్రేయస్సు కోసం దోహద పడాల ని కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విధుల పట్ల అంకితభావం తప్పనిసరి



**కోవూరు, నవంబర్ 13 ప్రభాతవార్త :** గ్రామ సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగు లందరూ ఎవరికి వారు వారికి కేటాయించిన విధులు బాధ్యతగా నిర్వహిం చా లని ఎం పీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరు మం డలం పడుగుపాడు సచివాలయాన్ని గురు వారం ఆ యన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయ ఉద్యోగి సమయ పాలన పాటించడమే కాకుండా సచివాలయానికి వచ్చే ప్రజల పట్ల వారి సమ స్యలు పూర్తిస్థాయిలో పరిశీలించి తగు పరిష్కారం చూపేలా చొరవ తీసుకోవాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చూపే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ ఉద్యోగులకు పలు సూచనలు చేశారు.

## అయ్యప్పస్వాముల భిక్షాటన





**కోవూరు, నవంబర్ 13 ప్రభాతవార్త :**పట్టణంలో గురువారం అయ్యప్ప మాల ధరించిన స్వాములు పురవీధుల్లో భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గురుస్వామి శేఖర్ స్వామి మాట్లాడుతూ 16వ తేది శివాలయంలో పడి పూజ జరుగు తుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామ పురవీధుల్లో అయ్యప్పలు ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ట్రాక్టర్‌లో అయ్యప్ప స్వా మి భక్త బృందం ఆధ్వర్యంలో గణనాథుడు, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప స్వాములను వివిధ పరిమళ పుష్పాలతో అందంగా అలంకరించి కోవూరు పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీలో జోష్ నింపిన ర్యాలీ



**కోవూరు, నవంబర్ 13 ప్రభాతవార్త :** కోవూరు పట్టణంలో బుధవారం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను నిరసిస్తూ మాజీ మంత్రి, రాష్ట్ర వైసీపీ పీఏసీ సభ్యులు ప్రస న్నకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతం కావడం పట్ల వైసీపీ నేతల్లో , కార్యకర్తల్లో పూర్తిస్థాయిలో జోష్ నిండుకుంది. గత 18 నెలల తర్వాత ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నియోజకవర్గ స్థాయిలో చేపట్టిన ఈ ర్యాలీకి స్వచ్ఛందంగా ప్రజలు, నేతలు, కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొని స్థానిక బజార్ సెంటర్‌నుంచి తాలూకా ఆఫీస్ సెంటర్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయడం పట్ల ఇటు కార్యకర్తల్లో పూర్తిస్థాయిలో ఆనందం వెల్లివిరిసింది. రానున్న రోజుల్లో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజ లకు తెలియజేసేలా కార్యక్రమాలను నిర్వమిస్తూనే ఉంటామని మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి గురువారం తెలిపారు. మొత్తం మీద బుధవారం నిర్వహించిన ఈ ర్యాలీ పూర్తిస్థాయిలో విజయవంతం కావడం పట్ల వైసీపీ నేతల్లో ఆనందం వెల్లివిరిసింది.

## షిరిడి సాయికి ప్రత్యేక పూజలు



**కోవూరు, నవంబర్ 13 ప్రభా త వార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో కార్తీక మాస గు రువారం పర్వదినం సందర్భంగా సాయినా థునికి ప్రాత: కాలమునే ఆలయ ప్రధాన అర్చకు లు జగదీష్ స్వామి ఆధ్వ ర్యంలో అషేక పూజలను సాంప్రదాయ బ ద్ధంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిం చా రు. అనంతరం అన్న ప్రసాద విత రణ కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తు లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 52వ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి

### - డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్



**నెల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త - వైద్యం** నెల్లూరు నగరంలోని 52వ డివి జన్ సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభు త్వం కృషి చేస్తోందని డిప్యూటీ మే యర్ రూప్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మం త్రి నా రాయణ సూచనల మేరకు ఆయన 52వ డివిజన్లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్ర మాలను గురు వారం పరిశీలిం చారు. మాట్లాడుతూ ఇప్పటికే 52వ డివిజన్ అభివృద్ధికి 1.50 కోట్ల నిధులను ఖర్చు చేశామ న్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభు త్వం ఒక వైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమంకు ప్రాధాన్యతిస్తూ ముం దుకు సాగుతుందన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంత్రి నారాయణ నిరంతరం పర్య వేక్షిస్తు న్నారన్నారు. నిరంతరం ప్రజల కోసం పని చేసే కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డును ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అస్మా మైనుద్దీన్, ప్రెసిడెంట్ వెంకయ్య యాదవ్, సెక్రటరీ షాషా మొహిద్దీన్, కో క్లస్టర్ ఇక్బాల్, ప్యారు ఖాన్, అహ్మద్, మామిడాల మధు, మహిళా క్లస్టర్ రేవతి, బూత్ కన్వీనర్ కోట రామారావు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులకు సహకరించండి: సీఐ అన్వర్ బాషా



**కందుకూరు నవంబర్ 13, ప్రభా తవార్త**కందుకూరు పట్టణం లో జరుగుతున్న రోడ్డు విస్తరణ పను లకు సహకరించాలని కందు కూరు సీఐ అన్వర్ బాషా ప్రజ లకు సూచించారు. గు రువారం పామూరు బస్టాండు ఆవరణలో తోపుడు బండ్ల నిర్వహకులుతో ట్రాఫిక్ నిబందనలపై అవగా హనా సమా వేశం జరిగింది. పట్టణ ఎస్సై శివనాగరాజు ఆధ్వర్యంలో జరి గిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని నిర్వ హకులుకు పలు సలహాలు సూచనలు చేశారు.ప్రధానంగా పామూరు బస్టాండ్ నుండి గుడ్లూరు జంక్షన్ వరకు రోడ్డు డివైడర్ పనులు నిర్వహిస్తున్నందున పెద్ద వాహనాల రాకపోకలను ఉదయం 8గంటల నుండి రాత్రి 8 గం॥ల వరకు నిషేధించారు.అలాగే రోడ్డుకు ఇరువైపుల గల షాపుల ముందు పార్కింగ్ చేయు వాహనాలను ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేసుకోవలసిందిగా షాపుల యజమానులకు సూచించారు.రోడ్డు పనులు జరిగినంత కాలం (తోపుడు బండ్లు)మొబైల్ వాహనాల అనుమతిని సైతం నిరోదించినట్లు చెప్పారు.ద్విచక్ర వాహన చోదకులు శిరస్త్రాణం ధరించాలన్నా రు.ప్రమాదవశాత్తు ప్రమాదాలు జరిగినప్పుడు వాహనచోదకులు ప్రాణ ప్రాయము నుంచి కాపాడు వచ్చునని తెలియజేశారు.మద్యం సేవించి వాహన చోదకులు వాహనాలను నడపరాదని తెలిపారు.కారులను నడిపే వా రు సీటు బెల్టులను ధరించాలని సూచించారు.ఇందుకు సహకరించాల్సిందిగా సీఐ ప్రజలకు విజ్ఞప్తిచేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శివనాగరాజు, పలువురు షాపుల యజమానులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా పంపిణి చేసిన నేతలు



**సీతారామపురం నవంబర్ 13 ప్రభాతవార్త** మారంరెడ్డిపల్లి సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ సోమన బోయిన రాజశేఖర్ మండల కన్వీనర్ చింతల శ్రీను ఆధ్వర్యంలో గురువారం మండలంలోని రైతులకు యూరియా పంపిణీ చేయడం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రైతులు యూరియా కోసం ఆందోళన చెంద వద్దని తగినంత యూరియా అందుబాటులో ఉందని ప్రభుత్వం రాయితీ ద్వారా అందిస్తున్నామని అన్నారు. రైతుల సంక్షేమమే కూటమి ద్యేయమని అన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి,తురకా వెంకటేష్,యువనాయకులు వికాస్ బాబు, బోగినేని కాశిరత్తయ్య,ఏడుకొండలు,అల్లూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెన్నా పొర్లుకట్ట పటిష్టంగా నిర్మాణం : కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి



**నెల్లూరు రూరల్, నవంబర్ 13, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పొట్టేపాలెం గ్రామంలో నేడు పెన్నా పొర్లుకట్ట నిర్మాణ పనులను టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పొర్లుకట్ట ఎత్తును పెంచి పటిష్టంగా నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. భారీ తుఫానులు వచ్చినా ప్రజల ప్రాణాలు, ఆస్తులకు ప్రమాదం కలగకుండా అన్ని రక్షణ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గతంలో తుఫాన్ సమయంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లడంతోనే ఇప్పుడు పొర్లుకట్టను బలంగా నిర్మాణం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మొన్నటి భారీ తుఫాన్ సమయంలో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అందరం కలిసికట్టుగా పని చేశామని చెప్పారు. కార్యకర్తలు, నాయకులు నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, శ్రీవేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత్‌రెడ్డి, టీడీపీ నెల్లూరు రూరల్ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, నెల్లూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మనుబోలు శ్రీధర్‌రెడ్డి, ఎమ్మెల్యే కార్యాలయం ఇన్‌చార్జి వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ర్యాలీ విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు



**కోవూరు, నవంబర్ 13 ప్రభాతవార్త** : మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోవూరులో బుధవారం నిర్వహించిన ప్రజా ఉద్యమ ర్యాలీ విజయవంతం చేసినందుకు పేరుపేరునా ప్రతి ఒక్కరికీ కృతజ్ఞ తలు తెలుపుతున్నామని మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డిఅన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం నివాసంలో మాట్లాడుతూ ఈ ర్యాలీలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు మేధావులు తటస్తులు పాల్గొనిర్యాలీ విజయవంతం అయ్యేందుకు సహకరించారన్నారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగిస్తూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ముందుకు సాగుతా మన్నారు.

## గీతాంజలి ఎన్ఎస్ఎస్ విభాగానికి జేఎన్‌టీయూ పురస్కారం



**కోవూరు, నవంబర్ 13 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల అనుబంధ ఎన్ఎస్ఎస్ విభాగానికి జేఎన్‌టీయూ అనంతపురం విశ్వవిద్యాలయం స్థాయిలో అత్యుత్తమంగా ఎన్ఎస్ఎస్ విభాగంలో ఎంపికై పురస్కారాన్ని అందుకోవడం త మ కళాశాల పేరు ప్రతిష్టలను మ రింత ఇనుమడింపజేశారని కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం కళాశాల ఆవరణంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి వై. మురళీకృష్ణ, జేఎన్‌టీయూ అనంతపురం వైస్ చాన్సలర్ డాక్టర్ సుదర్శనరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కిష్టయ్య చేతుల మీదుగా శాలువా, ప్రశంసాపత్రం, రూ. 5 వేల నగదు పురస్కారం అందుకోవడం తమకెంతో గర్వకారణం అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మురళీకృష్ణ మాట్లాడుతూ తమ కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యకలాపాల్లో రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో ముందుకు సాగుతుందన్నారు. ఇటీవల యోగాంధ్ర పోటీల్లో రాష్ట్ర స్థాయిలో నాల్గవ బహుమతి కైవసం చేసుకుందన్నారు. జాతీయ స్థాయి సమైక్యతా శిబిరాల్లో తమ ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారని, ఇప్పటికే తమ ప్రోగ్రామ్ ద్వారా ఎన్నో ఉచిత వైద్య శిబిరాలను, దంత శిబిరాలను సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం వలనే ఈ విజయం సాధ్యమైందన్నారు. ఇందుకు సహకరిస్తున్న కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రావణ్‌కుమార్ రెడ్డి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, తదితరులు ఉన్నారు.

## మండల తెలుగు యువత అధ్యక్షుడిగా రాగాల శివకృష్ణ



**ముత్తుకూరు, నవంబర్ 13, ప్రభాతవార్త** మండలంలోని కృష్ణపట్నం పంచాయితీకి చెందిన టిడిపి సీనియర్ నాయుడు రాగాల శివకృష్ణను మండల తెలుగు యువత అధ్యక్షుడిగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి నియమించారు. గురువారం వెంకటాచలం మండలంలోని చెముడుగుంటలోని (క్రిడ్స్) కళ్యాణ మండపంలో మండల క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాగాల శివకృష్ణను మండల తెలుగు యువత అధ్యక్షుడిగా ఎంపిక చేసారు. ఈ సందర్భంగా రాగాల శివ కృష్ణ మాట్లాడుతూ తనకు ఈ పదవిని ఇచ్చిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి, మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున యాదవ్, 20 పంచాయితీ టిడిపి నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. మండలంలో అందరిని యువత కలుపుకుని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## సబ్‌కలెక్టర్ వివాహానికి హాజరైన ఎమ్మెల్యే



**కందుకూరు నవంబర్ 13, ప్రభాతవార్త** కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమ వంశీ ఐఏఎస్ వివాహం వధువు సంధ్యతో నెల్లూరులోని జీవం ఫంక్షన్ హాలులో గురువారం జరిగింది. ఈ వివాహానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరైనారు.నూతన వధువరులు ఆశీర్వదించారు.వధువరుల ఉజ్వల భవిష్యత్తు ఆకాంక్షించారు.

## నివాసాలు మధ్య నీటిమడుగు



**వింజమూరు, నవంబర్ 13, ప్రభా తవార్త** వింజమూరు పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీ చెరువు లో తట్టు ప్రాంతంలో నివాసాల మధ్యకాలనీ స్థలాలలో నిలిచిన వర్షపు నీ రు ఇబ్బందికరంగా మారింది. ఖాళీగా ఉన్న స్థలాలలో చేరిన నీరు బయటకి వెళ్ళే అవకాశం లేకపోవడంతో నీటిలో దోమల ఉత్పత్తి కేంద్రంగా మారింది. దాంతో పరిసర ప్రాం తాల్లో నివాసం ఉంటున్న ప్రజలుభయాందోళన వ్యక్తం చేస్తున్నారు. బీసీ కాలనీలో కొంత మంది నివేశ స్థలాలను ప్రభుత్వం నుండి తీసుకొని వాటిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో ఆ ప్రాంతం ఖాళీగా ఉండడం వల్ల ఆ ప్రాంతమంతా దట్టంగా పిచ్చి మొక్క లు ముళ్ళ చెట్లుమొలిచాయి.కాలనీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఆ ప్రాంతంలో పడ్డ వర్షపు నీరు బయటకు వెళ్ళే పరిస్థితి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షపునీరు నేటికి బయటకు పోయేందుకు వీలు లేక చిన్నపాటి చెరువులను తలపి స్తున్నాయి. అంతే కాకుండా ఆ ప్రాంతంలో నివసిస్తున్నవారికి వైరల్ జ్వరాలు విషజ్వరాలు ప్రభలుతున్నాయి. తీవ్రమైన ఒళ్ళునొప్పులతో పాటు జ్వరాలతో మంచం పడుతున్నారు. ఇప్పటికైనాఅధికారులు ఆ ప్రాం తాన్ని సందర్శించి ఖాళీ ప్లాట్‌లలో నిలిచిన నీరును బయటకు పంపి ప్లాట్ల యజమానులకు నోటీసులు ఇచ్చి నిర్మాణాలు చేపట్టకపోతే ప్లాట్లు రద్దుచేసి వేరొకరికి మంజూరుచేయాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.



## అసత్య ఆరోపణల పై విచారణ జరిపి చర్యలు తీస్కోండి

### - వైఈఎస్ కమిటి విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కి వినతి పత్రం



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 13, ప్రభాతవార్త** ఆంధ్ర ప్రదేశ్ యాదవ్ ఎంప్లాయిస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖ, గురువారం వైఈఎస్ కమిటి విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కి వారి క్యాంప్ ఆఫీసులో వినతి పత్రం అందజేయడం జరిగింది. నెల్లూరు విక్రమ సింహపురి యూనివర్సిటీలో యు. శ్యామ సుందరం అనే విద్యార్థి గత కొంత కాలంగా అదే యూనివర్సిటీలో అసిస్టెంట్ రిజిస్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ జి. సుజయ్ కుమార్‌ని అసత్య ఆరోపణలతో బ్లాక్ మెయిల్ చేస్తూ మనోవేదనకు గురిచేస్తున్న సదరు విషయం యాజమాన్యానికి తెలిసినా కూడా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం శోచనీయం. అతనిపై సత్వరం విచారణ జరిపి చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ వైఈఎస్ కమిటి విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కి వారి క్యాంప్ ఆఫీసులో వినతిపత్రం అందజేయడం జరిగింది. న్యాయం జరగని పక్షంలో కార్యాచరణకు సిద్ధమవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కమిటీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కమిటీ సభ్యులు ఎం రవీంద్ర, వై జానకి రామ్, బి కోటేశ్వరావు, డి వెంకటేశ్వర్లు, బి మురళి, గోపాల్, వెంకయ్య, ప్రవీణ్, ప్రతాప్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శిదిలావస్థభవనం లో అంగన్వాడీ కేంద్రం





**బిట్రగుంట నవంబర్ 13 ప్రభాతవార్త:** బోగోలు మండలం తాళ్లూరు దళితవాడ లో అంగన్వాడీ కేంద్రం శిదిలావస్థ కమ్యూనిటీ హాల్లో నిర్వహిస్తున్నారు. ఈ భవనం లో స్లాబ్ పెచ్చులు ఊడిపడుతుండటంతో పిల్లల తల్లులు ఆందోళన చెందుతున్నారు. గత కొన్ని సంవత్సరాలనుండి ఈభవనం లోనే కేంద్రాన్ని నిర్వ హించడం జరుగుతోంది. ప్రత్యామ్నాయంగా పక్కా భవనం నిర్మించడం గాని, వేరే అద్దె భవనం లోకి మార్చడం జరుగలేదు. కావున ఈ కేంద్రాన్ని సురక్షిత ప్రాంతం లోనైనా అధికారులు స్పందించి నిర్వహించాలని పిల్లల తల్లితండ్రులు కోరుతున్నారు

## ప్రతి ఒక్క కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా : ఎమ్మెల్యే





**కావలి, నవంబర్ 13, ప్రభాతవార్త:** కష్టకలంలో పార్టీ పట్ల నిబద్ధత తో, విశ్వాసంతో పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తను నాగుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలియజేశారు. కావలి టీడీపీ కార్యాలయంలో గురువారం పట్టణ,అధ్యక్షులు క్లస్టర్, యూనిట్, బూత్, టౌన్ కమిటీల ప్రమాణస్వీకారం ఉత్సవాలు ఘనంగా జరిగింది. ముందుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని అభిమానులకు కేక్ తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. టీడీపీ కార్యకర్తలే పార్టీకి శ్రీరామరక్ష. ప్రతి కార్యకర్త పార్టీ బలం అని తెలియజేశారు. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కూడా టీడీపీ జెండాను ఎగరేసిన వారందరికీ గౌరవం లభిస్తుందన్నారు. కార్యకర్తల కష్టమే నేటి విజయానికి పునాది అని ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు. అందరికీ పదవులు ఇచ్చాం ఎవరికైనా మిగిలి ఉంటే తెలియజేయాలని ప్రతి ఒక్కరికి అవకాశం ఇవ్వడమే మా ధ్యేయం అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటూ మీ సమస్య నా సమస్యగానే భావిస్తాను అన్నారు ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం ఏర్పడిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,యువనేత నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న టీడీపీ ప్రమాణ స్వీకారోత్సవాలు కన్నుల పండుగలా మారాయని అభిప్రాయపడ్డారు. అనంతరం ఎమ్మెల్యే దగుమాటి అందరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు

**- వైసిపి పై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే** మెడికల్ కళాశాలలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రాద్ధాంతం అర్థరహితమని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. టిడిపి నాయకులు దీనిని గట్టిగా తిప్పి కొట్టాలన్నారు. జగనన్న కాలనీ పేరుతో నిర్మించిన ఇల్లు చాలా దారుణంగా ఉన్నాయని తట్టితే పడపోయే విధంగా నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. అక్కడ ఇల్లు తీసుకున్న వారికి మళ్లీ 20 సంవత్సరాల వరకు ఇల్లు రావని ఇదే వైసిపి పాలన అని మండిపడ్డారు. వార్డుల స్థాయిలో ఉన్న టిడిపి నాయకులు వైసిపి చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజల్లో తిప్పి కొట్టి ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కమిటీ, టిడిపి ముఖ్య నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించిన తిరివీధి



**కావలి, నవంబర్ 13, ప్రభాతవార్త:** కావలి 20 వార్డు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే దగుమాటి వీరాభిమాని తిరువీధి ప్రసాద్ తన ఇంటి ప్రహరీ పై కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి నిలువెత్తు ఛాయాచిత్రాన్ని ఏర్పాటు చేసి తన అభిమానాన్ని చాటుకోవడం జరి గింది. ఈ ఛాయాచిత్రాన్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సమక్షంలో గురువారం తిరువీధి ప్ర సాద్ కుటుంబ సభ్యులు ఆవిష్కరించి ఎమ్మెల్యే దగుమాటి జన్మదినోత్సవం శనివారం జరగనున్నందున ముందుగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా తిరువీధి ప్రసాద్ ఎమ్మెల్యే దగుమాటిని సెల్ఫీ పాయింట్ వద్ద నుండి మేళ తాళాలతో, బాణాసంచాతో, పూల జల్లుల తో ఘన స్వాగతం పలికారు. మహిళలు ఎమ్మెల్యేకు హారతులు పట్టి వారి అభిమానాన్ని చాటుకోవడం జరిగింది. తన ఛాయాచిత్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే దగుమాటి తిరువీధి ప్రసాద్ ను అభినందించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే దగుమాటిని తిరువీధి ప్రసాద్ దృశ్యాలవాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరువీధి ప్రసాద్ అభిమానులు, కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రజలకు అవగాహన



**బుచ్చి నవంబర్ 13 ప్రభాతవార్త** జిల్లా ఎస్‌పి ఆదేశాను సారం బుచ్చిరెడ్డిపాళెం సిఐ శ్రీనివా సులురెడ్డి, ఎస్ఐ సంతోష్‌రెడ్డి ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. నేషనల్ హైవేలో ఉన్న దామరమడుగు గ్రామంలో ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకపోవడం ,మద్యం త్రాగి డ్రైవ్ చేయడం వల్ల కుటుంబాలు నాశనమైపోతాయని వారు హెచ్చరించారు. మీతిమిరిన వేగం, ఆటోలలో అధిక జనాబా వంటివి చేయరాదని హెచ్చరించారు. వాహన చోదకులు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తగా వాహనాలు నడపాలని వారు సూచించారు.

## ప్రపంచ మధుమేహ దినోత్సవం

### - 2025 ముందస్తు గుర్తింపు జీవనశైలి మార్పులే కీలకం
### - నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ వైద్యులు



**నెల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త -వైద్యం** ప్రతి సంవత్సరం నవంబర్ 14న జరుపుకునే ప్రపంచ మధుమేహ దినోత్సవం మధుమేహంపై అవగాహన పెంపు. ముందస్తు గుర్తింపు, నివారణ చర్యల ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. మధుమేహం ఇప్పుడు పెద్దవారికే కాకుండా యువతలో కూడా వేగంగా పెరుగుతోందని తాజాగా గణాంకాలు చెబుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 20 ఏళ్ల లోపు 11 లక్షల మందికి పైగా పిల్లలు, యువకులు టైపు- 1 మధుమేహంతో బాధపడుతున్నారు. అలాగే 15-19 ఏళ్ల వయసులో టైపు- 2 మధుమేహం వచ్చే ప్రమాదం గత మూడు దశాబ్దాలలో రెండింతలు పెరిగింది. నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్స్ బృందం డాక్టర్ రవేంద్ర రెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ పెంచల్ ప్రసాద్ డాక్టర్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ మధుమేహం చిన్న వయసులోనే ఎక్కువగా కనిపించడం ఆందోళనకరం. ముందస్తు గుర్తింపు క్రమమైన పరీక్షలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అనుసరించడం ద్వారా దీర్ఘకాలిక సమస్యలను నివారించవచ్చు అని తెలిపారు. మధుమేహానికి సూచించే ప్రధాన లక్షణాలు- అధిక దాహం, తరచూ మూత్ర విసర్జన బరువు తగ్గడం, అలసట, గాయాలు ఆలస్యంగా మానడం అధిక బరువు, కుటుంబ చరిత్ర, రక్త పోటు లేదా వ్యాయామం లేకపోవడం వంటి ప్రమాదకర అంశాలు ఉన్నవారు క్రమం తప్పకుండా రక్త చక్కెర పరీక్ష చేయించుకోవాలి.

**నివారణ, నిర్వహణకు ముఖ్యమైన చర్యలు:** సమతుల్య ఆహారం- పిండి పదార్థాలు, కూరగాయలు, తేలిక ప్రోటీన్లతో కూడిన ఆహారం తీసుకోవాలి. నిత్య వ్యాయామం రోజు కనీసం 30 నిమిషాలు శారీరక వ్యాయామం చేయాలి. ధూమపానం, మద్యం మానేయాలి, ఒత్తిడి నియంత్రించాలి. వైద్యుల సూచనల ప్రకారం మందులు, పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలి. డాక్టర్స్ మాట్లాడుతూ రోజువారీ చిన్న మార్పులు ఉదాహరణకు వ్యాయామం పెంచడం, ప్రాసెస్డ్ ఆహారం తగ్గించడం, రక్త చక్కెర నియంత్రణలో గణనీయమైన మెరుగుదల తీసుకువస్తాయి. మధుమేహం నివారణ సాధ్యమే అవగాహన. ముందస్తు చర్యలు, ఆరోగ్యకరమైన జీవనశైలిలో అని అన్నారు. మెడికవర్ హాస్పిటల్ డాక్టర్స్, రవేంద్రరెడ్డి డాక్టర్ పి.విజయ్ కుమార్, కే.పెంచలప్రసాద్, వై.సుదర్శన్‌రెడ్డి, అభిషేక్ పాల్గొన్నారు.

## సంగంలో అట్టహాసంగా టిడిపి క్లస్టర్, మండల బూత్ కమీటిల సభ్యుల ప్రమాణస్వీకారం





**సంగం నవంబర్ 13 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో క్లస్టర్, మండల బూత్ కమీటిల సభ్యుల ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి టిడిపి జెండా ఆవిష్కరించారు. దివంగత నేత ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కేకును కట్ చేసి అనంతరం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్, దేవాదాయ ఖాఖ మంత్రి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పార్టీనిక్షేత్రస్థాయి నుండి బలోపేతం చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులుగా బాణా శ్రీనివాసులురెడ్డి, తెలుగు యువత అధ్యక్షులుగా కర్నాటి చరణ్‌రెడ్డి, తెలుగుయువత ప్రధాన కార్యదర్శిగా నెల్లూరు పెంచలయ్య, క్లష్టర్ ఇంచార్జిగా మెట్టు విజయకృష్ణారెడ్డి ఎస్‌సిసెల్ ప్రధాన కార్యదర్శి తాళ్లూరు కిషోర్, బిసిసెల్ అధ్యక్షులు అధ్యక్షులుగా కందుకూరు నాగరాజు, మైనార్టీ అధ్యక్షులు పఠాన్ ఫయాజ్, మైనార్టీ కార్యనిర్వాహకుడు సనవుల్లా, బిసిసెల్ సెల్ ప్రధాన కార్యదర్శిగా కోసూరు ఈశ్వరయ్య మార్కెట్ కోశాదికారిగా నెల్లూరు చిన్నా ,జెండాదిబ్బ గ్రామ మైనార్టీ అధ్యక్షులుగా షేక్ షషి , మండల కార్యనిర్వాహకులు వేణుబాలు తదితరులు ప్రమాణస్వీకారం చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్నాటి రవీంద్రరెడ్డి, సంగం సొసైటీ అధ్యక్షులుగా గుండ్ల పల్లి శ్రీనివాసులు యాదవ్, అన్నారెడ్డిపాళెం నీటి సంఘం అధ్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి , జిల్లాదళిత నాయకులు ఉక్కాల శ్రీనివాసులు, నీటి సంఘం అధ్యక్షులుబాబు, దువ్వూరు సొసైటీ చైర్మన్ బండా హరికిషోర్‌రెడ్డి, జెండాదిబ్బ నాయకులు పర్వతాల వెంకటరత్నం, వెంగారెడ్డిపాళెం నాయకులు సుధాకర్‌రెడ్డి, సూరాయపాళెం వపన్ మండలంలోని పలువురు టిడిపినాయకులు పాల్గొన్నారు.

## యదేచ్ఛగా గ్రావెల్ తరలింపు

**బిట్రగుంట నవంబర్ 13 ప్రభాతవార్త:** బోగోలు ఎమ్మార్వో ఆఫీస్ కి కూతవేటు దూరంలో ఎఫ్సీఐ గోడౌన్ లో వెనుక భాగంలో టిప్పర్లతో యదేచ్ఛగాగురువారం గ్రావెల్ అక్రమ రవాణా జరుగుతున్నదని మండల వైసీపీ కన్వీనర్ ఎం. వీరరఘు ఒక ప్రకటన లో ఆరోపించారు. ఈ గ్రావెల్ తరలింపు అధికారులు దృష్టికి వచ్చిందా లేదా అని ఆయన విమర్శించారు. వీటన్నిటికీ అనుమతులు ఉన్నావా ఉంటే అనుమతులు ఎవరు ఇచ్చారు వీటన్నిటి పైన సమగ్ర దర్యాప్తు జరిపించాల్సిందిగా అదే విధంగా ఈ అక్రమ గ్రావెల్ రవాణాపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు.

## చింతారెడ్డిపాలెం జంక్షన్ వద్ద అండర్ పాస్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ

### టెండర్లు పిలవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్న NHAI అధికారులు
### వెహికల్ అండర్ పాస్ తీసుకువచ్చిన ఎంపీ వేమిరెడ్డికి ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు
### టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అవిశ్రాంత కృషితో జాతీయ రహదారి 16 పై చింతారెడ్డిపాలెం జంక్షన్ వద్ద వెహికల్ అండర్ పాస్ వచ్చిందని తెలుగుదేశం పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి అన్నారు. ఇందుకు సంబంధించి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కూడా నవంబర్ 11న ఉత్తర్వులు జారీ చేసిందని, NHAI ప్రాంతీయ కార్యాలయం అధికారులు టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించిందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నో ఏళ్ల కల విపిఆర్ శ్రమతో నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు. మొత్తం ఆరు లైన్లుగా రహదారి ఉండనుందని చెప్పారు. వెహికల్ అండర్ పాస్ ఏర్పాటుతో స్థానిక ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయనిల, రహదారి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉంటుందని పేర్కొన్నారు. నిత్యం భయంతో బతికే ప్రజలకు ఇది ఎంతో ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. ఈ ఏడాదిన్నర కాలంలో ఐదారుసార్లు కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ నుఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కలిశారని, ప్రజల క్షేమం కోసం పాటుపడే ఇలాంటి వ్యక్తి మరొకరు ఉండరని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అధికారిక ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో త్వరలోనే టెండర్లు పూర్తయి పనులు ప్రారంభమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ము ఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి స్థానిక ప్రజ ల తరపున కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ముత్తుకూరు సెంటర్లో బైక్ రైడర్స్‌కు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



**ముత్తుకూరు, నవంబర్ 13, ప్రభాత వార్త :** ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా ఎస్పీ, నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ డీఎస్పీ ఆదేశాల మేరకు ముత్తుకూరు సెంటర్ లో బైక్ రైడర్స్‌కు ట్రాఫిక్ నిబంధనలపై గురువారం సిఐ రవి నాయక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ద్వి చక్ర వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్లు ధరించాలని సిఐ సూచించారు. అందులో భాగంగా హెల్మెట్ ధరించిన వారికి కృష్ణపట్నం పోర్ట్ సిఐ చాక్లెట్స్ పంపిణీ చేశారు. ఆయనతో పాటు ఎస్ఐ, సిబ్బంది ఉన్నారు.

## హాజీరాకు అభినందనల వెల్లువ



**ఉదయగిరి, నవంబర్ 13, ప్రభాతవార్త** మండల పరిధిలోని ఎంపీపీ ఎస్ మాసాయిపేట ఉర్దూ ప్రధాన ఉపాధ్యాయులుగా పని చేస్తున్న షేక్ హాజీర ఉర్దూ అకాడమీ ద్వారా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు ఎంపికయ్యారు. ఈ నేపధ్యంలో 11వ తేదీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖ మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకొని తిరిగి వచ్చిన హాజీరాను జిల్లా ఉర్దూ డీఐ ఖాజా మొహిద్దిన్ మండల విద్యాధికారులు తిప్పిరెడ్డి వెంకటేశ్వర్లు, తోట శ్రీనివాసులు అభినందించారు. వీరితో పాటు గ్రామస్తులు, స్థానికులు సహ ఉపాధ్యాయులు ఆమెకు అభినందనలు తెలియజేశారు. వృత్తి పట్ల ఇలా అంకితభావంతో పని చేస్తూ మరెన్నో ఉత్తమ అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. హాజీర పలువురికి ఆదర్శంగా కూడా నిలిచారని కొనియాడారు.

## ఓటర్ల జాబితాపై అన్ని రాజకీయ నాయకులతో సమావేశం



**ఉదయగిరి, నవంబర్ 13, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రేషనలైజేషన్ ప్రక్రియలో భాగంగా వింజమూరు మండలం కాటేపల్లి పీఎస్ నెంబరు 143 కు సంబంధించి పోలింగ్ కేంద్రమును వన్నూరప్పపాలెంకు మార్చుటకు ప్రతిపాదనలు పంపబడునని తెలియజేయడమైంది. ఓటర్ల జాబితాను రివిజన్ చేయాలని, 2026 లో భాగంగా ఓటర్ల జాబితా నవీనీకరణ లో బీఎల్ఓ ఏఈఆర్ఓ, ఈఆర్‌వోలు వారి స్థాయిలో ముఖ్య పాత్ర పోషించాలని తెలియజేశారు. ఎలక్షన్ ఫోగ్రాం మ్యాపింగ్‌ను పక్రియను 2025 ఓటర్ల జాబితాను 2002 ఓటర్ల జాబితాతో సరిపోల్చి త్వరితగతిన పూర్తి చేయాలని అందరూ ఏఈఆర్ఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయిలో రాజకీయ నాయకులు, నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల తహసీల్దార్లు, ఎలక్షన్ డీటీలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**వరికుంటపాడు, నవంబర్ 13, ప్రభాతవార్త** జనవిజ్ఞాన వేదిక వరికుంటపాడు శాఖ ఆధ్వర్యంలో వరికుంటపాడు పంచాయతీ కార్యాలయం వద్ద నెల్లూరు రెడ్ క్రాస్-సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జేవీవీ రాష్ట్ర అధ్యక్షులు కే.శ్రీనివాసులు, నెల్లూరు జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షులు పి.చెన్నకేశవులు, జిల్లా కార్యదర్శి పి.మాల్యాచలం, వరికుంటపాడు మండల ప్రధాన కార్యదర్శి డివి రమణయ్య, అధ్యక్షులు ఎస్‌కే కరిముల్లా, మండల ఉపాధ్యక్షులు ఆంజనేయులు, పఠాన్ రసూల్, మండల కోశాధికారి హజరత్ పాల్గొన్నారు. సర్పంచ్ దిలీప్ కుమార్, సీనియర్ బాధ్యతలు నాగార్జున, కాంతారావు, లక్ష్మీనారాయణ, పోలయ్య, బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులందరూ పాల్గొని రక్తదానం చేయడం విశేషం. 62 మంది రక్తదాతలు రక్తదానం చేశారు

# ర్యాలీలు విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు "కాకాణి"



**నెల్లూరు రూరల్, నవంబర్ 13, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో, ర్యాలీలు విజయవంతం కావడానికి కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా॥ కాకాణి గోవర్ధన్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ప్రజా ఉద్యమ ర్యాలీలు నెల్లూరు జిల్లాలో కూడా విజయవంతమయ్యాయి.

- వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమం ర్యాలీలలో ప్రజలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, విద్యావంతులు ర్యాలీలలో భారీగా పాల్గొని తమ మద్దతునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి తెచ్చిన మెడికల్ కళాశాలను చంద్రబాబు దుర్మార్గంగా, పిపిపి పద్ధతిలో స్వార్థ ప్రయోజనాల కోసం ప్రైవేటీకరణ చేస్తూ, ప్రజల సొమ్మును ప్రైవేట్ వ్యక్తులకు తాకట్టు పెట్టాలని ప్రయత్నిస్తున్నాడు. చంద్రబాబు వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. కూటమి ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి పెట్టిన ఆంక్షలు, వేధింపులు, అణచివేత ధోరణిని కూడా లెక్కచేయకుండా ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రజాస్వామ్యంలో ప్రజలు నిరసన తెలియజేసే హక్కును కాలరాసే విధంగా పాలనను కొనసాగిస్తున్నాడు. చంద్రబాబు ఇష్టారాజ్యంగా వ్యవహరించినా, ప్రజలు, ప్రతిపక్షాలు ప్రశ్నించకూడదనే ధోరణితో పనిచేస్తున్నాడు. బ్యారికేడ్లు పెట్టి నిలువరించాలని ప్రయత్నించినా, అనేక ఆంక్షలు పెట్టినా, కేసులు పెడతామని పోలీసులు భయపెట్టినా, ప్రజలు ప్రజా ఉద్యమ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయడం చంద్రబాబు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది.

### ప్రజా ఉద్యమం ర్యాలీలో అంబటి రాంబాబుపై పోలీసుల వైఖరిని ఖండిస్తున్నా

రెచ్చగొట్టి, కవ్వింపు చర్యలకు దిగడం, కేసులు పెట్టడం కోసమే అంబటి రాంబాబుపై పోలీసుల దురుసు ప్రవర్తన. మాజీ మంత్రిగా పనిచేసిన అంబటి రాంబాబును సీఐ స్థాయి అధికారి దుర్భాషలాడటం, హేయంగా మాట్లాడటం చంద్రబాబు ప్రభుత్వపు దిగజారుడు వ్యవస్థకు నిదర్శనం. ప్రజా ఉద్యమం ర్యాలీ విజయవంతం కాకూడదని చంద్రబాబు పోలీసులను ఉపయోగించి ఎక్కడికి అక్కడ హౌస్ అరెస్టులు, లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించడానికి ప్రయత్నించారు. తాడిపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని గృహ నిర్బంధంలో ఉంచడం, కూటమి ప్రభుత్వపు అరాచక చర్యలకు పరాకాష్ట. ప్రజల నిరసనలకు పోటాపోటీగా అధికార పార్టీ నాయకులు కార్యక్రమాలు పెట్టి ప్రజా ఉద్యమాన్ని ఆపేందుకు చూశారు. చంద్రబాబు ప్రభుత్వంలో దళితులపై కక్ష సాధింపులు జరుగుతున్నాయి. నెల్లూరు జిల్లాలోని సర్వేపల్లి నియోజకవర్గంలో తోటపల్లి గూడూరు మండలం, డక్కిలివారిపాళెం గ్రామంలో దళిత కుటుంబం ఒక పూట తిని, ఒక పూట తినకుండా కట్టుకున్న ఇంటిని నిట్టనిలువునా కూల్చివేశారు.

- గ్రామ కంఠం భూములు అనుభవంలో ఉన్నవారు అనుభవించవచ్చునని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నా, గ్రామ కార్యదర్శికి కూల్చే అధికారం లేకున్నా, వందలాది పోలీసులను మోహరించి ఒక పేద దళిత కుటుంబం కట్టుకున్న ఇంటిని కూల్చడానికి మనసు ఎలా వచ్చిందో అర్థం కావడం లేదు. ప్రశ్నించిన అమాయక గిరిజనుల ఇంటిపైకి వెళ్లి, గొంతులు కోస్తున్న అరాచక పాలనను నేడు ప్రజలు చూస్తున్నారు.
- ఇవే చివరి అవకాశంగా భావించి, కూటమినేతలు ప్రజలను అన్యాయంగా అణగతొక్కుతూ, దొరికిందల్లా దోచుకుంటున్నారు.
- ప్రభుత్వ, ప్రైవేటు భూములతో పాటు, దేవాలయ భూములను కూడా కూటమినేతలు విడిచిపెట్టడం లేదు.
- వెంకటాచలం మండలం, కాకుటూరు గ్రామంలోని శివాలయానికి చెందిన భూమి కూటమి పాలనలో దోపిడీకి గురైంది.
- పొదలకూరులో ప్రైవేటు వ్యక్తుల భూములలో తెలుగుదేశం నాయకులు టేకు చెట్లు నరికేశారు.
- ఉదయగిరి నియోజకవర్గంలో అగ్రిగోల్డ్ భూములలో యూకలిప్టస్ చెట్లను నరికి, అమ్ముకున్నారు.
- పంటపాళెం వద్ద పామాయిల్ యూనియన్ల పేరిట పామాయిల్ ట్యాంకర్ల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు.
- తెలుగుదేశం పార్టీకి చెందిన వారే మీడియా సమావేశాలలో ఎమ్మెల్యే అడిగిన డబ్బు కట్టకపోతే కాళ్లు ఇరుగ్గొడుతానని బెదిరిస్తున్నారని మాట్లాడుతున్నారు.
- బూడిద తరలించే బంకర్ల నుండి 300/ రూపాయల చొప్పున కూటమినేతలు దారి దోపిడీ చేస్తున్నారు. సర్వేపల్లి నియోజకవర్గానికి పరిశ్రమలు, వ్యాపారస్తులు రావాలంటే, తెలుగుదేశం నాయకుల దారి దోపిడీలకు భయపడుతున్నారు. కాంట్రాక్టు పనుల కోసం జెన్కో లాంటి ప్రభుత్వ సంస్థలపై దాడులు చేయిస్తున్నారు. రాష్ట్రంలో కూటమిపాలనలో ఎన్ని దారుణాలు జరుగుతున్నా, అధికారానికి తలొగ్గి పోలీసులు మొక్కుబడిగా వ్యవహరిస్తున్నారు.
- ప్రజలు చంద్రబాబు దుర్మార్గపు పాలనను, జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనను బేరీజు వేసుకొని, తమ నిరసనను వెళ్లగక్కుతున్నారు.
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటూ, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనను ప్రజలు తిరిగి కోరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఓడిపోయిన తర్వాత ప్రజల్లో కనిపించిన దాఖలాలు లేవు.
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజల కోసం పోరాటాలు చేస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్నారు.
- ఉమ్మడి నెల్లూరు జిల్లా, కందుకూరు నియోజకవర్గంతో సహా, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, ప్రజల నుండి దాదాపు 10 లక్షల సంతకాలు సేకరిస్తున్నాం. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 నియోజకవర్గాలు, కందుకూరు నియోజకవర్గంతో సహా 11 నియోజకవర్గాల్లో నియోజకవర్గ ఇంచార్జీల ఆధ్వర్యంలో జరిగిన ప్రజా ఉద్యమ ర్యాలీలు విజయవంతం చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలకు పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు.

## మండల కాల అన్నదాన కార్యక్రమం ఉభయకర్తగా మర్రిపల్లి శివ



**రాపూరు, నవంబరు 13 ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీ మహా విష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో మండల కాల అన్నదాన కార్యక్రమంలో బాగంగా 29వ రోజైన గురువారం భక్తి శ్రద్దలతో అయ్యప్ప స్వామి, గోవింద స్వామి, శివ స్వామి మాలాధరణ చేసిన స్వాములకు, మద్యాహ్న బిక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ఉదయం గణపతి హోమం, అయ్యప్ప స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. కార్తీక మాసంలో ప్రతి రోజు ఆలయంలో గణపతి హోమం, సాయంత్రం అకాశధీపం ప్రజ్వలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం మహావిష్ణువు స్వామి వారి ధ్వజస్థంభం వద్ద అకాశ దీపం పెట్టారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ బిక్ష కార్యక్రమానికి ఉభయదాతలుగా రాపూరుకు చెందిన మర్రిపల్లి శివ, సోనీ, మర్రిపల్లి మహేష్ గీత, కేతనబోయిన సురేష్, మల్లేశ్వరి, పోలమ్మలు వ్యవహరించారు. పలువురు అయ్యప్ప,గోవింద, శివ స్వాములు, భక్తులు తదితరులు స్వామి వారి భిక్ష స్వీకరించారు. స్వాములకు భిక్ష దాతలకు ఆలయ అర్చక స్వామి రాముమిశ్ర స్వామి వారి తీర్థ ప్రసాదాలను, వేదమంత్రాలతో అశీర్వచనాలు ఆందజేశారు.

## సాయిబాబాకు ప్రత్యేక పూజలు



**విడవలూరు, నవంబర్ 13 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని వెలసియున్న శ్రీ దత్త సాయి మందిరంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి ఉదయం అభిషేకం, అర్చనలు అర్చకులుచే అత్యంత వైభవంగా చేశారు. భజన భక్త మండలి వారిచే భక్తి గీతాలు ఆలపించి పల్లకి సేవ,మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా చేబ్రోలు చేబ్రోల్ వెంకయ్య, రాజేశ్వరి, మోనష్ వెంకట సాయి లు వ్యవహరించారు.